SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆందరు కోరుకొనునది
అశోకా
సుగంధ వక్కపొడి

ఆంధ్రపత్రిక

కె. పోలంగారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

Regd. No B. 66 EDITOR: LEGLEAKAKA K. NAGESWARA RAO పంపుటం 53, సంచిక 287

విజయవాడ, శుక్రవారం 20-1-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు 12 పైసలు

మహారాష్ట్రంలో విలీనానికి గోవా ప్రజల వ్యతిరేకత

34వేల మెజారిటీతో కేంద్రపాలిత ప్రాంతంగా వుండాలని నిర్ణయం

లీషాప్ చీ పుత్రుని అరెస్టు

టోక్యో, జనవరి 19: చైనా అధ్యక్షుడు లీషావ్‌చీ రెండవ కుమారుడును యువన లీయున్ జోను యీ రోజు తెల్లవారగట్ల అరెస్టు చేసినట్లు పెకింగ్‌లోని యోమియురి పత్రికా విలేఖరి తెలియ చేశారు.

ఈ అరెస్టు జరిగినట్లు పెకింగ్‌లో వాల్ పోస్టరు అంటించారు.

విప్లవ దళంలోని 916వ యూనిట్ పేర యీ పోస్టర్‌ను అంటించారు. లీషావ్‌చీ రెండవ కుమారుడయిన లీయున్‌తోను యీ యూనిట్‌వారు పట్టుకొని, పెకింగ్ తూర్పు భద్రత శాఖకు యీ ఉదయం 2.30 గంటలకు తప్పుగా చెప్పినట్లు యీ పోస్టర్‌లో పేర్కొన్నారు.

ఈ విప్లవ దళం ప్రతినిధుల సమావేశంలో నిన్న హువాంగ్ పతి [illegible] యాంగ్ చింగ్ మాట్లాడుతూ, విజేతలతో ప్రత్యేకంగా మంతనాలు జరుపుతున్న అవిధి పడరని లీయున్‌తోను విమర్శించినారు. ఆ తర్వాత యీ దళం యీ యాయనను పట్టుకొని, అవిధి పరునిగా పోస్టర్‌లో పేర్కొన్నారు.

ఈ 916వ యూనిట్‌కు యిది వరలో లీయున్‌తో ఒక వాయకునిగా ఉండేవారు.

ఐది ప్రజాస్వామ్య విజయమని గోవా నాయకుల హర్షప్రకటనలు

పాంజి, జనవరి 19: డామన్, డియ్యూలలోవలెనే గోవనుకూడా తమ రాష్ట్రం కేంద్రపాలిత ప్రాంతంగానే వుండాలని జనవాక్యి సేకరణద్వారా ప్రకటించారు గోవా కేంద్ర పాలిత రాష్ట్రంగానేవుండాలని కోరుతూ 1,72 191 మంది ఓటు చేయగా, మహారాష్ట్రలో విలీనం కావాలని 1,34,170 మంది ఓటు చేశారు.

గోవా జనవాక్య సేకరణలో కేంద్రపాలిత రాష్ట్రంగా వుండాలన్న ప్రతిపాదనకు 34,021 వోట్లు మెజారిటి లభించింది. నిన్న రాత్రి వోట్ల లెక్కింపు నిలిపివేసే సమయానికి విలీనాన్ని వ్యతిరేకించినవారికి తొమ్మిదివేల వోట్లు మెజారిటి లభించింది. నిన్నర్రాత్రి మొత్తం 442పోలింగ్ కేంద్రాలకు 380 కేంద్రాలలో వోట్లను లెక్కించడం పూర్తి అయింది. మిగతా కేంద్రాలకు చెందిన వోట్లను నేడు లెక్కించారు.

1961 జనాభా లెక్కల ప్రకారం గోవాలో మొత్తం 6,34,584 జనాభా వున్నది. వీరిలో 3,88,654 మంది హిందువులు, 2,30,997 మంది కాథలిక్‌లు, 14716 మంది ముస్లింలు వున్నారు.

500సంవత్సరాలపాటు పోర్చుగీస్ ఆడించిన పుస్తు తర్వాత 1961 డిసెంబరు 19 న తేదీన గోవా విముక్తి చెందింది. దీనికి పాజి రాజధాని. మార్గోవా ప్రధాన వాణిజ్యకేంద్రం. ఈ రెండువోట్లు సహజ సిద్ధమైన వోడరేవులు వున్నాయి.

గోవాలో అనేక చరిత్రాత్మకమైన చర్చీలు వున్నాయి

గోవాను పోర్చుగీస్ చెందిన అల్బా తోడి అల్బుకర్క్ 1510లో స్వదేశీయులను తూర్పు ఇండియాలో పోర్చుగీస్ ఆధిపత్యానికి కేంద్రంగా రూపొందించాడు.

1961 లో యిది విముక్తి చెందిన తర్వాత 1961 జూన్ ఎనిమిదవ తేదీన ప్రజాస్వామ్యపాలన స్థాపింపబడింది.

పరోక్షపద్ధతిపై ప్రత్యక్షంగా 1963 డిసెంబరు 9 వ తేదీన ఎన్నికలు జరిగినవి. మొదటి ప్రజాప్రభుత్వం 1963 డిసెంబరు 20 వ తేదీన ఏర్పడింది. వ్యవసాయ రంగంలోనే కాకుండా గోవాను యాంత్రిక రంగం ఆక్రమించే దాకు వీలుగా అభి

మిగతా 2 వ పేజీలో

"తీర్పు ఆమోదించాలి" కామరాజ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 19: గోవా భవిష్యత్ ప్రతిపత్తి గోవన్ల తీర్పు స్పష్టంగానే తెలియవచ్చింది గనుక, 'అందరూ దానిని ఆమోదించాలని' కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడిక్కడ అన్నారు.

మద్రాసు నుంచి నేడే అక్కడకు వచ్చిన శ్రీ కామరాజ్, గోవాలో ప్రజాభిప్రాయ సేకరణ పరిణామ ఫలితంపై వ్యాఖ్యానిస్తూ పై విధంగా అన్నారు.

మద్రాసు, జనవరి 19: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేటి ఉదయం విమానంలో ఢిల్లీ వెళ్లారు.

"నైతిక విజయం మాదే" - బాంబోర్కర్

పాంజిం, జనవరి 19: మహారాష్ట్రలో విలీనానికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు యిచ్చినప్పటికీ యిది తమకు నైతిక విజయమేనని మహారాష్ట్రవాది గోమంతక్‌పార్టీ అధ్యక్షుడు మాజీ గోవా ముఖ్యమంత్రి అయిన శ్రీ దయాసాండ్ బాంబోర్కర్ చెప్పారు.

మతసామరస్యంతో వ్యవహరించవలసినదిగా గోవా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ విలీన అనుకూలవాదులు తమ ధైర్యాన్ని విడనాడరాదన్నారు.

ఈ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. ప్రభు మాట్లాడుతూ, కేంద్ర పాలిత ప్రతిపత్తి తాత్కాలికమైనదనీ, ప్రజాస్వామ్యంలో, ప్రజాస్వామ్య పద్ధతులలో మార్పులను తేవడం సాధ్యమేనని అన్నారు.

భువనేశ్వర్, జనవరి 19 : ఒరిస్సాలోని 140 శాసనసభాస్థానాలోనుగాను 68 స్థానాలకు నిన్నటివరకు 171 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

లోక సభకు:

గుంటూరులో ఇండిపెండెంటు బందరుకు మితవాద అభ్యర్థి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) గుంటూరు జ. 9:

గుంటూరు లోక్‌సభ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా శ్రీ ఎన్. వి. ఎల్ నరసింహారావు నేడు నామినేషను దాఖలు చేశారు ఇక్కడి కాంగ్రెసు అభ్యర్థి కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య ఒంగోలు లోక్‌సభ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కె జగన్నయ్య నామినేషనును దాఖలు చేశారు

నరసరావుపేట లోక్‌సభ స్థానానికి శ్రీ పి. బ్రహ్మానందం మితవాద కమ్యూనిస్టు పార్టీ కూడ నామినేషనును ఈ రోజు దాఖలు చేశారు.

గుంటూరు జిల్లాలోని అయా నియోజక వర్గాలకు ఈ క్రింద పేర్కొన్న అభ్యర్థులు యీ వేళ నామినేషన్‌ల దాఖలు చేశారు.

గుంటూరు—1 : శ్రీ కె వల్లయ్య లింగం (మితవాద కమ్యూనిస్టు),

గుంటూరు—2 : శ్రీ కె. నాగయ్య (మితవాద కమ్యూ), శ్రీ బి. సాంబశివరావు (ఇండిపెం),

రేపల్లె : శ్రీ వి. బలరామయ్య (మితవాద కమ్యూ)

మంగళగిరి : శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ (మితవాద కమ్యూ), శ్రీ జె అంజిరెడ్డి (అతివాద కమ్యూనిస్టు డమ్మీ),

దుగ్గిరాల : శ్రీ బి. నాగిరెడ్డి (అతివాద కమ్యూనిస్టు డమ్మీ).

సందిగ్ధానికు అతివాద మితవాద అభ్యర్థులు

విజయవాడ, జనవరి 19: నందిగామ నియోజకవర్గంను డి మార్కిస్టు కమ్యూనిస్టుపార్టీ (అతివాద) అభ్యర్థి శ్రీ కర్లాటి రామమోహనరావు, మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పాటిబండ్ల కోదండరామయ్య లోకేంద్రీ స్థానాలకు తమ నామినేషన్లన్ యీరోజు యిక్కడ ఆర్. డి. ఒ శ్రీ ఎం.ఎస్ రాజాజీపట్ట దాఖలు చేశారు.

మితవాద కమ్యూనిస్టు అభ్యర్థిగా డమ్మీ. అభ్యర్థిగా శ్రీ ఇనగంటి కాశేశ్వరరావుకూడ నామినేషన్ దాఖలు చేశారు.

కంకిపాడు, పెనమలూరు నియోజక వర్గాలకు ఎవ్వరూ యీరోజు దాఖలుచేయలేదు.

బందరులో లోకసభకు మితవాదుల అభ్యర్థి

శ్రీ చండ రామలింగయ్య

(స్వకీయ విలేఖరి)

బందరు, జనవరి 19—గుడివాడ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మాగంటి అంకినీడు నేడు ఇక్కడ నామినేషన్‌ను దాఖలు చేశారు. ఇదే స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా శ్రీ చొప్పన జగపతి రావు నామినేషన్ దాఖలు చేశారు.

బందరు లోక్ సభకు శ్రీ చంద్రరావు లింగయ్య (మితవాద కమ్యూనిస్టు) నామినేషన్‌ను దాఖలు చేశారు.

ఈ క్రింది అసెంబ్లీ నియోజక వర్గాలకు ఈ దిగువన అభ్యర్థులు ఈ రోజు నామినేషన్‌లు దాఖలు చేశారు.

బందరు: మాజీ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ సన్నాల వేణుగోపాలరావు (ఇండిపెండెంట్) శ్రీ పెదసింగు లక్ష్మణరావు (కాంగ్రెస్)

అవనిగడ్డ : శ్రీ గరికిపాటి దుర్గాంబ, (మితవాద కమ్యూనిస్టు):

పుల్లేశ్వరం : శ్రీ మెట్టపీరయ్య (మితవాద కమ్యూనిస్టు), శ్రీ యర్రా త్రిశూలపాణి (ఇండిపెండెంటు), శ్రీ పిన్నింటి పమిడేశ్వరరావు (కాంగ్రెసు), శ్రీ పొంటి రాజగోపాలరావు (ఇండిపెండెంటు),

గుడివాడ : శ్రీమతి మునుమూరి కస్తూరి దేవి (కాంగ్రెస్), శ్రీ మునుమూరి భాస్కరరావు (కాం. డమ్మీ).

బలహీన స్థితిలో పూరీ శంకరులు

పూరీ, జనవరి 19 . గోవధ నిషేధం కోసం జగద్గురు,పూరీ శంకరాచార్య నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి 61 రోజులు అయ్యింది.

నేడిక్కడ వెలువడిన వైద్య ప్రకటనలో క్రింది విధంగా పేర్కొనబడింది.

"పూరీ శంకరులు నేడు చాలా బలహీనంగా ఉన్నారు. నిన్న ఛాతీ కుడివైపున బాధపుట్టిందని శంకరాచార్య చెప్పారు. దాని నేడు అదే చాలా కు తగ్గిపోయింది. అయితే ఆయన సాధారణ ఆరోగ్య పరిస్థితి నిన్నటి నాటికంటే ఉన్నది. పూరీశంకరుల పరిస్థితి ప్రమాదకరంగా వుగనుని చిరకాలి వైద్యులు నిస్పృహ తెలిపారు.

ఆయుర్వేదనిపుణునికి వర్తమానం

పూరీ, జనవరి 19: నిరాహారదీక్ష కొనసాగిస్తున్నజగద్గురు శంకరులకు ఆయుర్వేద ఔషధాలను వాడడానికి సంసిద్ధుడనైనట్లు ఢిల్లీకి పూరీకి ఆయుర్వేద నిపుణుని పంపవలసి దిగా తక్షణ వర్తమానం చేశారు.

అలోపతి (ఇంగ్లీషు) మందులు తీసుకోవడానికి జగద్గురువులు నిరాకరించారు. ఆయుర్వేద నిపుణుని సంప్రతి చాలన్నారు. జగద్గురు బలహీనంగా ఉన్నా పూర్తి స్పృహలోనే ఉన్నారు. ఇతర ఆశ్రమ వాసులు స్త్రోత్రాలు పఠిస్తున్నందుగా పరుండి శంకరాచార్య పూజాదికం నెరవేర్చారు.

గోవధ నిషేధంపై అమాయకులయిన ప్రజానీకాన్ని పెడత్రోవన పట్టించి వోటు సంపాదించడానికి అధికారవర్గం యుల్లిస్తున్నదని ఢిల్లీలో కరపత్రాలే అర్థం విషయమై వ్యాఖ్యానిస్తూ పూరీ శంకరులు వివరించారు.

చాలా రాష్ట్రాలలో గోవధపై పూర్తి నిషేధం ఉందని, అది లేని చోట్ల కొద్ది కాలంలో అది జరుగగలదని ప్రభుత్వం తప్పకుండా ప్రచారం చేస్తున్నదని కూడా వారు అన్నారు. దీక్షా విరమణచేయవలసిందిగా శ్రీమతి గాయత్రీదేవి తంతినంపారు.

పరిష్కారానికి బ్రహ్మచారి సూచన

న్యూఢిల్లీ, జనవరి 19: సుప్రీంకోర్టు తీర్పును చేయడం ద్వారా ఉత్తరప్రదేశ్ గోవధ నిషేధ చట్టాన్ని అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తింపజేసేందుకు కేంద్రప్రభుత్వం అంగీకరిస్తే యీ సమస్యపై నిర్ణయిస్తే ప్రతిష్టంభన పరిష్కారం కావడానికి దోహదకారి కాగలదని సత్వర రక్షణ గోరక్ష మహాభియాన్ సమితి అధ్యక్షుడు సంత్ ప్రభుదత్త బ్రహ్మచారి చెప్పారు.

బృందావన్‌లోని ఆశ్రమంలో పి. టి. ఐ. విలేఖరితో జరిపిన గోష్ఠిలో శ్రీ బ్రహ్మచారి పై విషయం తెలిపారు. ఈయన యీ ఆశ్రమంలోనే నిరాహారదీక్షచేస్తున్నారు.

ఎద్దులను వధించేందుకు వయోపరిమితి ఇరవైఏడుంటి 13 ఏళ్లకు తగ్గిస్తూ సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పుపై తాము ఒక్కప్రముఖ న్యాయవాదితో సంప్రదించామనీ, గోసంరక్షణకు సంబంధించి రాజ్యాంగం లోని ఆదేశిక సూత్రాలు ధృష్ట్యా ప్రభుత్వం అపీలు చేస్తే దానిని సుప్రీంకోర్టు పునః పరిశీలించవచ్చునని ఆ న్యాయవాది చెప్పారని శ్రీ బ్రహ్మచారి అన్నారు.

హైదరాబాద్‌లో వదంతులు: సంఘటనలు

హైదరాబాద్, జనవరి 19 : పూరీశంకరులు మరణ వార్త వదంతులు నేటి ఉదయం జంటనగరాలలో వ్యాపించాయి. ఈ వార్తలను ఆధారపడినవారు నిస్పృహతో కార్యకర్తలు హర్తాల్ ప్రకటించారు. చాలా దుకాణాలు మూసివేయడం జరిగింది.

సుల్తాన్‌బజార్‌లో రాళ్లు విసిరిన సంఘటనకూడా జరిగినట్లు సమాచారం చేరింది. సుల్తాన్‌బజార్‌లో గుమిగూడిన గుంపును పోలీసులు చెదరగొట్టారు. మరెట్టి సంఘ

(మిగతా 2 వ పేజీలో)

చైనా సంఘర్షణలో 15 వేలమంది మృతి

తూర్పు యూరప్ వర్గాల అంచనా: నాంకింగ్‌లో 1500 మందికి పైగా రెడ్‌గార్డుల వధ

న్యూఢిల్లీ, జనవరి 19:

చైనాలో అధికారంకోసం మావో, లీషావ్‌చీ అనుచరులమధ్య జరుగుతున్న పోరాటంలో ఎంతమంది మరణించిఉంటారో ఖచ్చితంగా చెప్పలేకపోయినప్పటికీ, రెడ్‌గార్డులకు, లీషావ్‌చీ అనుయాయులకు మధ్య జరిగిన సంఘర్షణలలో ఇంతవరకు కనీసం ఐదువేల మంది అయినా చనిపోయి ఉంటారని తూర్పు యూరప్ వర్గాలద్వారా తెలుస్తోంది

ముఖ్యంగా పెకింగ్, షాంఘై, నాంకింగ్ పట్టణాలలో రెడ్‌గార్డులకు, ఫ్యాక్టరీకార్మికులకు బాగా పోరాటం జరిగిందని కూడా యీవర్గాల ద్వారా తెలిసింది.

నాంకింగ్ మావో ప్రత్యర్థుల చేతులలో ఉన్నట్లు తెలుస్తోంది. లీషావ్‌చీయే స్వయంగా మావోపై తిరుగుబాటును నడపుతున్నారు.

లాంచీలో ఆశ్రయంపొందుతూ సంఘర్షణలు జరుగుతుండే ప్రదేశం 1500 మంది రెడ్‌గార్డులు చనిపోగా, ఉంటారని, లీషావ్‌చీ అనుయాయులు పరిస్థితిని పూర్తిగా తమ ఆధీనంలోనికి తెచ్చుకో గలుగుతారేకూడ తెలియదు. ఈ పట్టణంలోని ఆటారియా హోటల్ శ్రీ లీ అనుచరుల చేతులలో ఉన్నట్లు తెలుస్తోంది.

కుంమింగ్, కియాంగ్సీ మరియు అనేక ప్రాంతాల్లో కూడ సంఘర్షణలు తీవ్రంగా జరిగాయని అనుకుంటున్నారు.

ఈ పోరాటం క్రమంగా అంతర్యుద్ధంగా మారుతోంది. దీనివల్ల చైనా తీవ్ర ఆర్థిక ఇక్కట్లకు ఎదురొడ్డవలసి వస్తోంది.

ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు మహాశయులకు విజ్ఞప్తి

మన నియోజకవర్గంనుంచి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేయుటకు అనుమతులు పొందినందుకు నిర్ణయంతో నిర్ణయించుకొని మీ మద్దతు కోరుతున్నాను.

వట్టి వెంకటరంగ పార్థసారథి
ఉంగుటూరు, (తాడేపల్లిగూడెం. తా.)

హైదరాబాద్‌లో కొన్ని సిటీబస్‌ల రేట్లు పెరుగుదల

ఆర్. టి. సి. ప్రతినిధి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19: కొన్ని రూట్‌లలో సిటీబస్ ఛార్జీలలో పెరుగుదలకోసం ప్రతిపాదనలు ఏర్పాటులో అసంతృప్తులు తొలగించటం వలన, క్రమబద్ధం చేయటంవలన ఏర్పడిందని ఆర్. టి. సి. ప్రతినిధి ఒకరు తెలియచేశారు.

బస్ ఛార్జీల విధింపు పద్ధతిని మార్చే ప్రభుత్వంవిధి లేదని అయన స్పష్టంగా పేర్కొన్నారు. మైలుకు 5 పైసలు ఛార్జీ ఉండాలన్న ప్రభుత్వ నిబంధనకు ఇప్పుడు మార్పు చేయబడిన ఛార్జీలు కూడ లోబడి వున్నవని అయన అన్నారు.

0.9 కిలో మీటర్ దూరంలో సిటీబస్ రూట్‌లలోగా స్టేజీలు మామూలు ఏర్పాటు చేయబడతాయి, అంటే ఒక రూట్‌లో ఇంకా అదనంగా స్టాప్‌లు ఉండాలని ప్రజలు కోరేపక్షంలో, ప్రయాణీకుల సౌకర్యానికి బట్టి స్టాప్‌లను ఏర్పాటు చేయటం జరుగుతుందనీ, కాని ఛార్జీలు మారకుండా అలాగే ఉంచబడుతుందనీ, తేడాలు (ఛార్జీలలో) చాలా కాలంగా కొనసాగుతున్నవనీ, అయన అన్నారు.

8 నంబరు రూట్‌లో చార్మినార్‌నుంచి సికింద్రాబాద్ స్టేషన్‌కు దూరం 14.8 కిలో మీటర్లు. దీన్నిబట్టి బస్సు ఛార్జీ 45 పైసలు అయిపోతుంది. కాని ఈ నెల 15 వ తేదీనుంచి క్రమబద్ధం చేయటంలోనుగ తరువాతకూడా 40 పైసల ఛార్జీయే వసూలు చేయబడుతోంది అని ఉదాహరణగా పేర్కొనబడింది.

ఈ క్రమబద్ధంవలన ఆర్. టి. సి. ఆదాయాలు పెరిగినా, అది చాలస్వల్పంగా వుంటుందని తెలియచేయబడింది..

చవాన్ చే నామినేషన్ దాఖలు

బొంబాయి, జనవరి 19: సతారాలోకసభ స్థానానికి డేరియా గౌ శ్రీ శ్రీ వై. బి. చవాన్ నేడు నామినేషన్‌ను దాఖలు చేశారు.

విద్రోహ నాగాల కాల్పులవల్ల ముగ్గురు ఆంధ్రపోలీసుల మృతి

మరో నలుగురు గ్రామస్థులు కూడా మరణం

ఇంఫాల్, జనవరి 19: మణిపూర్‌లోని కాల్పుల విరమణ అమలులోవున్న ఉఖ్రుల్ సబ్ డివిజన్‌లో థోమురూంపద్ద వున్న ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు శిబిరం పై 17 వ తేదీ తెల్లవారుజామున నేషనల్ సోషలిస్టు కౌన్సిల్ నాగాలమూకలు ఒకటి హఠాత్తుగా దాడిచేసి కాల్పులు జరిపిన ఫలితంగా 7 గురు వ్యక్తులు మరణించినట్లు నేడు ఇక్కడ అందిన అధికార వర్తమానంద్వారా వెల్లడయింది.

200 మందిదాకా ఉన్న ఈ సాయుధ నాగ విద్రోహుల మూకలు తేలికరకం ఎర తుపాకులు, స్టెన్ తుపాకులు, గ్రనేడ్‌లు, 2 లంగరాల తుక్కులతోను శిబిరంపై దాడి చేసి పోలీసులతో పరస్పరం కాల్పుల్ జరపటం సాగించారు.

ఈ కాల్పుల సంఘర్షణలో ఇద్దరు సాయుధ పోలీసులు అక్కడికక్కడే మరణించారు. ముగ్గురికి తీవ్రగాయాలయి వారిలో ఒకరు ఆసుపత్రిలో మృతి చెందారు. ముగ్గురు నాగ్రామస్థులను కూడా విద్రోహులు కాల్చి చంపారు. మరో 5 గురికి తీవ్రంగా గాయపరిచారు. వారిలో ఒక బాలిక ఆసుపత్రిలో మరణించింది.

ఈ కాల్పుల సంఘర్షణ పాల గంటలు సాగింది. గత కొద్ది వారాలుగా, విద్రోహులు 20 ఇళ్లను తుంటలపెట్టి థోమురూంలోని ధాన్యపు కొట్లను ధ్వంసం చేశారు.

ఆంధ్ర పోలీసు శిబిరమును నాగ విద్రోహులు సంపూర్ణంగా నాశనంచేయటానికి అవకాశం లేకుండా, దగ్గరకోసి ఇంఫాల్ కరాంగ్ శిబిరంనుంచి అనుపుతూలాలు మరియానికి వచ్చి అనుకొన్నవి. అదివులలోకి పారిపోతూ విద్రోహులు ఒక సాయుధ పోలీసును చెందిన తుపాకిని కూడ (టామీగన్) చేజిక్కించుకొని పోయినట్లు తెలుస్తోంది.

విద్రోహులవైపు ఎవరు మృతి చెందినదీ వెంటనే తెలియలేదు.

విద్రోహులు, వారి పంటను కోసుకొని పోయారని కూడ ఈ వార్తలు తెలియచేస్తున్నవి.

తెలంగాణా ఎన్. జి. ఓ. సంఘంలో చీలికలు

నాన్ సెక్రటేరియట్ సిబ్బందిచే ప్రత్యేక సంఘం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19: సెక్రటేరియట్‌తో సంబంధం లేని తెలంగాణా ఎన్. జి. ఓ. లు సంయుక్త సంఘం నుంచి విడిపోయి, తమ కోర్కెల సాధనకు శ్రీ ఎస్. టి. కున్నప్ప అధ్యక్షుడుగా ఏడుగురు సభ్యులతో ఒక తాత్కాలిక సంఘాన్ని ఏర్పాటు చేసికొన్నారు.

హైదరాబాద్ ఎన్. జి. ఓ. లకేంద్ర సంఘం ప్రతినిధి ఒకరు యీ చీలికకుగల కారణాలను వివరిస్తూ జనవరి 14వ తేదీన తెలంగాణా నాన్ సెక్రటేరియట్ ఎన్. జి. ఓ. లు ఎంతో ప్రయత్నించారు కాని సెక్రటేరియట్ తెలంగాణా ఎన్. జి. ఓ. లు సమాయి నిరాకరణ విధానాన్ని అవలంబించినందున, యీ ప్రయత్నం ఫలించలేదన్నారు. సంయుక్త సంఘంలో సీటి విశ్వాసం పూర్తిగా పోయిందన్నారు.

ఇంజనీర్ కబీర్ ఖాన్ మృతి

హైదరాబాద్, జనవరి 19: కేంద్ర నీటిపారుదలమంత్రి పరిశీలన నిమిత్తం నాగార్జునసాగర్ సందర్శిస్తూ ఉండగా ఆయన వెంటవున్న రాష్ట్ర పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గత మంగళవారం హఠాత్తుగా మృతి చెందారు.

వారు నల్గొండవ్యాప్తంలో (డైవర్షన్ టన్నెల్) మంత్రి వెంట నడుస్తూవుండగా ఈ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ కబీర్‌ఖాన్ లోనమ్మ పైనపడ్డారని చెప్పి సైట్ ఆఫీసులోనికి తీసుకువెళ్లగా అపస్మారం లేకుండా వెంటనే మరణించారు.

శ్రీ కబీర్‌ఖాన్ త్వరలో రిటైర్ ఇంజనీరు అవవలసివుంది.



శ్రీ బాలాంజనేయ ప్రశ్న

12 నెలలకు జాతకము రు 2/— ప్రశ్నకు 3 రు 2/— పూర్తి పేరు, జాబు వ్రాయ వెళ్ళు చిరునామాలను హనుమాన్ జ్యోతిషాలయము 10 వ నెం, అరండల్ పేటు గుంటూరు—2.

వేలం ప్రకటన

కర్నూలుజిల్లా, నంద్యాలగ్రామం పోలీసు లో యు.22ం లోట 5—2—67న వేలము పెట్టబడును. కావలసినవారు వేలములో పాల్గొనవలయును.

మిరియాల వెంకటేశ్వర్లు, నంద్యాల.

మద్రాస్ స్మాల్ కాజెస్ కోర్టు
Suit No. 5.47/65

వాది : సిల్క్ ట్రేడర్స్
ప్రతివాది : ఎస్. జయరామయ్య, కడప.

న్యాయంచేయబడిన గట్టలంపరుకులకు రావలసిన రు. 1140 లకు దాఖలైన పై దావా మూడవకోర్టులో 27—1—67 తేది ఉ.11 గంటలకు విచారణకై వాయిదా వేయ: జరిగి. జి. వి. సుబ్రహ్మణ్య అయ్యర్, వాదుల వకీలు

ఏజెంట్లు కావలెను

శ్రేష్టమైన మాలలంకరణసామాగ్రి, పౌడర్ సెంట్ కలములు, వాచీస్ట్రాపులు, తక్కువ వెలకు సమయములో విక్రయిస్తూ, నెలకు రు. 175 నుండి రు.300 వరకున్ను మరియు కమీషను పంచి దించుకొనగలిగేటంటు కావలెను. ఉచితంగా పంపు విషయములకు, పాంపిల్ పెట్టుటకు వ్రాయండి.
Metro Agencies (India),
Sadar Bazar. AP Delhi—6.

1966 67
మదరాసు రేసులు
ఆదివారం 22 జనవరి 1967
• ది మద్రాసు గోల్డ్ కప్
• ది రాధా మెమోరియల్ కప్
గురువారం 26 జనవరి 1967
• ది ఇండియన్ డెర్బీ కప్
• ది రామనాథ అయ్యర్ మెమోరియల్ కప్

వేలం అమ్మకం

ఇండియా ప్రెసిడెంటు తరపున, కంట్రోల్ ఆఫ్ స్టోర్స్, దక్షిణరైల్వే, మద్రాస్—23 వారిచే జారీచేయబడిన ఉత్తరువుల మేరకు 27—1—67 తేదీన ఉదయం 10 గంటలకు పాలక్కాడ్, జనరల్ స్టోర్సు డిపోద్వారా, పనికిరాని పెట్రోల్ తుక్కు, రైలుపట్టాలు, ఫిష్ ప్లేట్లు, టయిరులు, కమర్షియల్ క్యాలిక్ సిల్టింగ్‌తుక్కు, పనికిరాని కోల్ గ్రేట్సు మరియు కొయ్యతుక్కు, ఖాళీ రొప్పిళ్ళు మరియు అనేక యితర చిల్లర సామగ్రి పదార్థాలను ప్రభుత్వ ఆక్షనర్లయిన చంద్రమణి అండ్ కంపెనీ, 117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1 వారిచే బహిరంగవేలము చేయబడును. ఇతర వివరములకు అక్షనర్లకు వ్రాయండి.

ఏజెంట్లు కావలెను

మాచే తయారు చేయబడు బర్మా ఆగర్ బత్తీలు, గొడుగుమార్కు వోట్ మస్కు, ధూపద్రవ్యములను కొని, విక్రయించదలచిన వ్యాపారులకు—ఇతరములైన ఆగరుబత్తీలు తయారుచేయువారిలు మాకుపరికరాలేటక్కువ ధరకు లభించును. ఈ ఆగరుబత్తీలు అన్నిటి కంటే మనోహరమైన మచ్చట గలవి. అందువలన, మా ఆగరుబత్తీలనే విరివిగా కొని, ఉపయోగించదలచినదిగాను మరియు వ్యాపారులందరు మా ఆగరుబత్తీలనే భారీగా కొని విక్రయించదలచినదిగాను గోరుచున్నాము.
మా ఏజెంట్లుగా పనిచేయ దలచినవారు క్రింది అడ్రసుకు వ్రాయగోరడమైనది.
Joker Chemical Works,
13 Mowbrays First Cross Street
Alwarpet Madras-18. Phone 74233.

తుమ్మూరు గ్రామ పంచాయతీ
కొండరు నోటీసు

వెల్లూరుజిల్లా తుమ్మూరు గ్రామ పంచాయతీతో రూ.5000 —ఎస్టిమేటుగలరోడింగు రూము నిర్మాణమునకు 31—1—67 తేది సాయంత్రము 3 గంటలవరకు గ్రామ పంచాయతీ ఆఫీసులో సర్పంచ్‌గారిచేతగానీ వారి అధికారము పొందినవారిచేతగానీ సీల్డు టెండరు ఏర్పరచబడును. డిపాజిట్టు రూ.250 —లు చెల్లించి రశీదు టెండరుతో జతపర్చవలెను. డిపాజిట్టులేని టెండర్లు అంగీకరించబడవు. అదేరోజు సాయంత్రము 4 గంటలకు టెండర్లు పరిశీలించబడును. మరిన్ని ఇతర నియమములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.
(సం) నల్లారెడ్డి వెంకటరెడ్డి.
సర్పంచ్, 12—1—67.

కావలెను

సర్టిఫికేట్/ట్రేడ్ బ్రాండ్ తయారు & ఇతర తయారు భారీగా విక్రయించుటకై
(ఎ) బిస్కెట్లు, పఫ్సు, అర్రోరూటు: నెలకు రు. 400 టిన్నులు. (బి) స్టానిక పేస్ట్రీ, అర్రోరూటు: నెలకు రు. 170 టిన్నులు. (సి) పేస్ట్రీ: నెలకు రు. 150 టిన్నులు. (డి) స్టాపిస్టులు: పరిశీలించుట కావలెను. రిజిస్టరు సహకారులు దరఖాస్తులు చేయవచ్చును. దరఖాస్తులు విశ్వసనీయమైనవి పంపవలెను. ఫారం 1 కి రు. 2/—క్రెడిట్ పోస్టల్ అడ్రస్ పంపి పొందవలెను. SPENCER MARTIN (India Private Corporation. Post Box No. 5552, Bombay-14

** మార్కెట్ ధరలు **

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, 19 1—67 విజయవాడ మెయిన్ మార్కెట్ యార్డులో ఇవాళ రు నేడు ఆంధ్రదేశపు ఇతర ప్రాంతాల నుండి కొనుగోలు చేసిన 17—1—67 నాటి ధరలు క్రింద ఇవ్వబడ్డాయి. 100 కిలోగ్రాములకు లెక్క 20 పుంగనూరులు).

ధాన్యం

	క్రొత్తవి 75 కి.	100 కి.
విజయవాడ	రు. 37.13	49.50
నరసరావుపేట	37.13	49.50
చిత్తూరు	—	—
తక్కళ్ళు :		
విజయవాడ	31.13	41.50
కాకినాడ	31.13	41.50
ఒంగోలు	31.13	41.50
పిఠాపురం	—	—
వృత్తిపని కాటుకలు		
కాకినాడ	34.13	45.50
వేరుశనగ :		
విజయవాడ	—	—
మిరపకాయలు :		
తేజా	37.13	49.50

మిలకట్టియం

గుంటూరు		100 కి.
విజయవాడ	క్రొత్తవి	77.02
నరసరావుపేట	,,	77.02
తక్కళ్ళు :		
విజయవాడ	క్రొత్తవి	64.82
కాకినాడ	క్రొత్తవి	64.82
నరసరావుపేట	,,	64.82
విజయదశమి		—
పప్పు కృష్ణ కొబ్బరి :	క్రొత్తవి :	
కాకినాడ		70.93
పసుపు : చిత్తూరు		—
పసుపు : విజయదశమి		—
మిరపకాయలు : చిత్తూరు	పాతవి :	77.02

వేరుశనగ

కాయలు : విజయవాడ		143.47
నంద్యాల		—
బద్వేలు		—
విజయనగరం		146.00
పప్పు విజయవాడ		210.00
నంద్యాల		—
బద్వేలు		—
విజయనగరం		213 33
మూడు విజయవాడ		434.90
నంద్యాల		—
బద్వేలు		—
విజయనగరం		431.11

తవరాలు

కందులు : విజయవాడ	క్రొత్తవి	79.00
గుంటూరు		78.00
విజయదశమి		—
మినపప్పు : విజయవాడ		146.00
గుంటూరు		150.00
విజయదశమి		—
పెసలు : విజయవాడ		120.00
గుంటూరు		116.00
విజయదశమి		—
జొన్నలు		
విశాఖపట్నం	క్రొత్తవి :	—
ఒంగోలు	పాతవి :	—

జొన్నలు

కాకినాడ:	1 వ రకం	99.00
	2 వ రకం	87.00
పిండివుండాలు :	మొదటిరకం	—
	మూడవరకం	—
నిత్తూరులో :	మొదటి రకం	100.00
	మూడవరకం	72.00
అనకాపల్లిలో :	మొదటిరకం	—
	మూడవరకం	—
తునిలో :	1 వ రకం	—
	3 వ రకం	—

జీడిపప్పు

వేటపాలెం, తెలుపుకలర్ రకం		1068.68
	దేశవాళి	—
	బద్దలు	954.54
	ముక్కలు	818.19

మిర్చి

గుంటూరు	జి. 2. ఒకటవరకం	300.00
	జి. 2 రెండవరకం	290.00
	జి. 2. చర్మ రకం	—

నెయ్యి

ఒంగోలులో		820.00
	నెల్లూరు	850.00
గుంటూరులో		850.00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి వరలు)	క్రొత్తవి	పాతవి
విజయవాడ :	370.00	430.00
రాజమండ్రి :		
పాలకొల్లు :	350.00	400.00

పసుపు

మర్గిరాలలో :	కొమ్ములు	110.75
	కొమ్ముగుండ	—
	దుంపలు	105.50
కడపలో	కొమ్ములు	110.00
	దుంపలు	105.00

జనపనార

విజయవగరం:	మొదటిరకం	109.8
	రెండవరకం	104 49
	మూడవరకం	96.45
విశాఖపట్నంలో:	మొదటి రకం	—
	రెండవరకం	—
	మూడవరకం	—

మద్రాస్ మార్కెట్
వెండి ధరలు

మద్రాసు, జనవరి 19 :

వెండి కిలోగ్రాం	రు. 372.00
వెండి 10 గ్రాములకు	రు. 3.75

బంగారం (14 కారెట్లు)

గ్రాము	రు. 8.50

నగల బంగారం (22 కారెట్లు)

1 గ్రాము	రు. 15.50

వేరుశనగనూనె

మద్రాస గడ్డంగవద్ద చిల్లరగా 100 కి. గ్రాములు రేటు	రు. 445.00

వేరుశెనగ కాయలు

80 కిలోగ్రాములు	రు. 173.00

ఆముదం

100 కిలోగ్రాములు	
తిరువళ్ళూరు	రు. 370.00

కొబ్బరినూనె

క్లిప్ ఎం. ఎస్.	రు. 79.50
ఆలోప్	రు 79.00
రాజా	రు. 79.00

వేరుశనగపిండి

72 కిలోబస్తా	రు. 49.00

ఆకాశవాణి

శనివారం. జనవరి 21

హైదరాబాద్-ఎ
(405.4 మీ)

ఉ : 6.00 వందేమాతరం, 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్యగోష్ఠి, 7.15 సంగీతశిక్షణ 7.30 లయ చిత్రం 7.45 సుగంధంగీత్ 8.30 విజయవాడ వార్త.

మ : 11.45 మాధ్యమిక పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణభారతి 1.40 చిత్రమాలిక 2.20 క్షణమాత్రం 3.30 బాలానందం.

సా : 5.30 స్థానిక ప్రకటనలు 6.05 వార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 దీక్ష 7.40 వీరాను సంగీతం 7.45 వరూధిని 8.10 పరిచయ పత్రం 8.40 చిత్రసీమ 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11.10 జనగణమన.

హైదరాబాద్ బి

(కడప : 333.3 మీ)
(విశాఖపట్నం : 322.6 మీ)

సా : 5 30 నుండి రా : 11.10వరకు

(89.42 మీ)

ఉ : 6.00 ఎ వరకు 8.00 ఎ వరకు.
మ : 11.45 సంగీత విద్వాంసులు. 12.30 ఎ వరకు 2.10 చిత్రసీమ 2.30 కె. చంద్రమౌళి 3.30 ఎ వరకు.
సా : 5.30 ఎ వరకు 7.15 ఎ వరకు 8.20 సుబద్ధ సంగీతం 8.30 ఎ వరకు 9.20వరకు సంగీతం 9.30 ఎ వరకు 11.10 జనగణమన.

విజయవాడ
(357.1 మీ)

ఉ : 6.00 వందేమాతరం, 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.55 వీరాను సంగీతం 7.15 సంగీతశిక్షణ 7.30 పాటల్లి 8.30 వాద్యబృందం.
మ : 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 [illegible]

గుంటూరుజిల్లా సహకార బ్యాంకి

హైకోర్టుచే తాత్కాలిక ఇంజెక్షన్ ఉత్తర్వు

(స్వకీయ విలేకరి)

తెనాలి, జనవరి 18—గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకి (తెనాలి) ప్రస్తుత నిర్వాహకవర్గం నవంబరు కాల పరిమితి (1967 ఫిబ్రవరి 24) పూర్తి అయిన తరువాత సహకార చట్ట నిబంధనల ప్రకారం సహకార సంఘాల ప్రాతీయ రిజిస్ట్రారు (విజయవాడ) ఈ బ్యాంకికి తన ప్రతినిధి లేదా ప్రతినిధులను నియమించరాదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎం. కృష్ణారావు నిన్న తాత్కాలిక ఇంజెక్షన్ ఉత్తరువులు జారీ చేశారు.

బ్యాంకు మేనేజిమెంటు తరపున అభ్యర్థులు శ్రీ కె. రెడ్డెమ్మ ఈ అర్జీ దాఖలు చేశారు. శ్రీ పి. ఎ. చౌదరి (అడ్వకేట్) మేనేజిమెంటు తరపున హాజరైనారు.

కరీంనగరంలో ధాన్యం లెవీ

హైదరాబాద్, జనవరి 18—ఆంధ్రప్రదేశ్ ధాన్య సేకరణ ఉత్తరువు ద్వారా సంక్రమించిన అధికారాన్ని వినియోగించుకొని కరీంనగర్ జిల్లా కలక్టరు, జిల్లాలో ఎపి కార్పొరేషన్‌కు విక్రయించవలసిన బియ్యం శాతం 50 గా నిర్ణయించారు. డిశంబరు 25 నుంచి ఈ ఉత్తరువు అమలులోకి వచ్చింది.

గుడివాడ మిల్లర్ అభ్యర్థన

గుడివాడ, జనవరి 18—దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ డి. ఎస్. చోప్రా ఇక్కడికి రాగానే ప్రయాణికుల సంఘం అధ్యక్షులు డాక్టర్ టి. వెంకటేశ్వరరావు, కృష్ణా జిల్లా రైస్ మిల్లర్ల సంఘం కార్యదర్శి శ్రీ ఎ. వి. సుబ్బారావు వారికి పుష్పగుచ్ఛాలు సమర్పించి స్వాగతం చెప్పారు.

ప్రయాణికులకు అవసరమైన ప్లాట్‌ఫారం మీద నీడ వసతులు, పై తరగతి ప్రయాణికులకు బుకింగ్ ఆఫీసు అవసరాన్ని గురించి శ్రీ వెంకటేశ్వరరావు వివరించారు.

శ్రీ సుబ్బారావు కేరళ వగైరా ప్రాంతాలకు బియ్యం ఎగుమతికి ఎక్కువ వ్యాగనులను కేటాయించాలని కోరారు. గుడివాడ చుట్టు పట్ల 65 బియ్యం మిల్లులు కలవని, ఇది పెద్ద లోడింగ్ సెంటరు కనక, ఇక్కడ గూడ్సు షెడ్డును మెరుగుపరచాలని కోరారు. ఈ సూచనలను సానుభూతితో పరిశీలించగలనని శ్రీ చోప్రా వీరికి వాగ్దానం చేశారు.

సర్దీపట్నంలో గంధపుచెక్క స్వాధీనం

కాకినాడ, జనవరి 18 : జిల్లా పారెస్టు ఆఫీసుకు వచ్చిన ఫ్లయింగ్ స్క్వాడ్ విభాగం వారు గురువారమునాడు సర్దీపట్నంలోని ఒక ఇంటినుండి రు. 6 వేల విలువగల 600 కిలో గ్రాముల మంచి గంధపు చెక్కను స్వాధీనం చేసుకున్నారు.

సర్దీపట్నమునుంచి కలకత్తాకు, తదితర స్థలాలకు విస్తరు అయిన మంచిగంధపు చెక్కల దొంగరవాణా ఒక క్రమపద్ధతిలో కొంతకాలముగా సాగుతోందని, జిల్లా ఫారెస్టు ఆఫీసువారు దీనిని అరికట్టుటకు ప్రయత్నం సాగిస్తున్నారని తెలుస్తోంది.

గోవాప్రజలకు పాటిల్ విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 19 : గతాన్ని మర్చిపోయి, గోవాను పరిణత సౌభాగ్యవంతంగా, శాంతియుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయవలసినదని, రైల్వేలమంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ నేడు గోవా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గోవాలో ప్రజాభిప్రాయసేకరణ ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ, గోవన్లు ఇందుకు తగ్గట్టుగా ప్రవర్తించి, ఆ ప్రాంతపు భాగ్యోదయానికి కృషి చేయగలరనే తమ విశ్వాసమని ఆయన అన్నారు.

గోవాలో పరిపాలన వ్యవస్థ విషయం గోవన్లకే విడిచిపెట్టాలన్నది కాంగ్రెసు విధానంగా ఉంటూనన్నదని, ఈ విధానానికి అనుగుణంగానే ప్రజాభిప్రాయసేకరణ జరిగిందని ఆయన వివరించారు.

కేంద్రపాలిత ప్రాంతంగా గోవా ఉండడానికి గోవన్లు సంతృప్తి వ్యక్తం చేశారు గనుక, వారి కోర్కెను గౌరవించవలసే ఉంటుందని ఆయన అన్నారు.

గోవాలోని కాంగ్రెసు శాఖను ప్రత్యేక ప్రాంతీయ సంఘంగా పునర్వ్యవస్థీకరించి బలపర్చటం జరుగుతుందని, అధికారయుతంగా పనిచేయటం ప్రారంభిస్తుందని ఆయన చెప్పారు.

శ్రీపురుషోత్తమ కాకోడ్కర్ సంస్థకు అధ్యక్షులుగా ఉంటారా అని అడగ్గా ఆ విషయం శ్రీ కామరాజు నిర్ణయించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

నెహ్రూ బిపాయానికి అనుగుణం

గోవా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి [illegible] లో ఒక ప్రకటనలో గోవన్లు సమైక్యం, స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ అభిప్రాయాలకు అనుగుణంగా ఉన్నదని తెలిపారు.

గోవా కేంద్రపాలిత రాష్ట్రంగా ఉండాలన్న స్వర్గీయ నెహ్రూ చేసిన సూచనకు, జనమత్య సేకరణ ఫలితం అనుగుణ్యంగా ఉన్నదని, యునైటెడ్ గోవన్స్ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ క్రిస్టోఫోరో [illegible] ప్రకటించారు.

విజయవాడ

తూర్పుకు స్వతంత్ర, పడమరకు జనసంఘ అభ్యర్థులు

విజయవాడ, జనవరి 19 : విజయవాడ (తూర్పు) నియోజక వర్గానికి శాసనసభకు అభ్యర్థిగా యీ రోజు లుక్కడ పురపాలక కార్యదర్శి శ్రీ బి. రవీంద్రనాథ్ స్వతంత్ర అభ్యర్థి శ్రీ కోలా కోటేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారు.

విజయవాడ పశ్చిమానికి జనసంఘ అభ్యర్థి శ్రీ బాయన [illegible]రావు తమ నామినేషన్ దాఖలు చేశారు. శ్రీ నిడుముక్కల నాగభూషణం కూడా జనసంఘ అభ్యర్థికి డమ్మి నామినేషన్ దాఖలు చేశారు.

నర్సాపురం, పాలకొల్లు

నర్సాపురం, జనవరి 19 : నర్సాపురం పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గాలకు నేడు నర్సాపురం ఆర్.డి.ఒ., రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఎ.ఆర్. జయప్రకాశ్ ముందు నామినేషన్ దాఖలు అయినవి.

నర్సాపురం : శ్రీ పరకాల శేషావతారం (కాంగ్రెస్), శ్రీ వేదాంతం వెంకటసుబ్బారావు (ఇండి.), శ్రీ పాదుల్లేనరసింహం (ఇండి.), శ్రీ వెంకటరత్నం (ఇం.), శ్రీ రుద్రరాజు సత్యనారాయణరాజు (అతివాద కమ్యూనిస్టు).

పాకొల్లు : శ్రీ రుద్రరాజు సూర్యరాజు (కాంగ్రెస్), శ్రీ కోడాపాటి వెంకటరావు (స్వతంత్ర) శ్రీ కె. వెంకయ్య (ఇం.), శ్రీ జి. వెంకటేశ్వరరావు (ఇం.), శ్రీ ఎ. తిరుపతిరావు (కాం.), శ్రీ పాలపెట్టి శేషావతారం (అతివాద కమ్యూనిస్టు)

సంతనూతలపాడు, పెదకూరపాడు, చీరాలకు నామినేషన్

ఒంగోలు, జనవరి 19 : సంతనూతలపాడు (రిజర్వు) అసెంబ్లీ నియోజకవర్గానికి శ్రీ తవనం వెంకయ్య (అతివాద కమ్యూనిస్టు), శ్రీ మేడికొండ నర్సయ్య (అతివాద కమ్యూనిస్టు డమ్మి. పెదకూరపాడు నియోజకవర్గానికి శ్రీ గణపాలెం సుబ్బారెడ్డి (కాంగ్రెస్), శ్రీ పుతుంబాక వెంకటపతి (అతివాద కమ్యూనిస్టు), శ్రీ కొల్లపల్లి జోసెఫ్ (ఇం). చీరాలకు నియోజకవర్గానికి శ్రీ కందిమళ్ల బుచ్చయ్య (స్వతంత్ర), శ్రీ కొల్లా వీరరాఘవయ్య (స్వతంత్ర డమ్మీ)లు నేడు ఒంగోలు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ జి. వెంకటరెడ్డిగారి నామినేషన్లను దాఖలుచేశారు. (స్వ.వి)

పాటిల్ నామినేషన్

బొంబాయి, జనవరి 19 : రైల్వేల మంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ నేడిక్కడ తమ నామినేషన్ దాఖలు చేశారు.

తిరుపతి దేవస్థానం కొత్త కార్యనిర్వాహకులు

హైదరాబాద్, జనవరి 19 : తిరుపతి తిరుమల దేవస్థానం ధర్మకర్తల సంఘాన్ని రాష్ట్రప్రభుత్వం పునర్నిర్మాణం చేసింది. క్రియాశీలురు పైడి నరసింహప్పారావు, గాదిరాజు జగన్నాథరాజు, వెనిగళ్ల సత్యనారాయణ (ఎం.ఎల్.సి.), బి. గోయంకా, అన్నం విశ్వనాథరావు, రాణి సుమిత్రాదేవి, కె. కొండలరావు, కె. కొండారెడ్డి, కె. నాథ్యప్పనాయుడు ఈ కొత్త సంఘంలో సభ్యులుగా నియమించబడ్డారు. వీరుగాక మరి ఇద్దరు సభ్యులు నియమించబడవలసి ఉన్నది.

సమైక్యంగా కృషిచేయాలని, మహారాష్ట్రలో విలీనానికై, ప్రచారం చేసినవారు. దాన్ని వ్యతిరేకి చినవారు విభేదాలు విస్మరించాలని విలీన వ్యతిరేక సమితి ఘటన ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్రకరేకర్ నేడొక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

నెహ్రూ విధానాలనుంచి కాంగ్రెస్ వైదొలగలేదు

వ్యక్తులనుబట్టి కాక పేరిని బట్టి ఓటు చేయాలని ప్రధాని ఇందిర ఉద్బోధ

భిల్వారా, జనవరి 19 : దివంగత ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ విధానాలను కాంగ్రెసు పార్టి గట్టిగా అనుసరిస్తున్నదని, ఒక రకమైన విధానాలను కొనసాగించడం ఏదో గొప్పగుణం అన్న ఉద్దేశంతోగాక, దేశానికి ప్రయోజన కరమైనందున ఆ విధానాలను అనుసరించటం జరుగుతున్నదని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న యిక్కడి అన్నారు.

నిన్న యిక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, భారత ఆర్థికాభివృద్ధికి విదేశీ సహాయం అవసరమనీ, ఎట్టి షరతులూ లేకుండా యీ సహాయం లభిస్తే, భారత్ పట్టాలెక్కగలదనీ ఆమె అన్నారు.

చైనా, పాకిస్థాన్ దాడికాలంలో ఆమె చేసిన ఉత్తేజాన్ని పరిరక్షించుకుని, దేశ నిర్మాణానికి వినియోగించుకోవాలని ఆమె ఉద్బోధించారు.

సభ జరగటానికిపూర్వం, ఆమె చిత్తూర్ ఘడ్ వచ్చినప్పుడు గోవధ వ్యతిరేకులు ప్రదర్శన జరిపారు.

కోటాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ముస్లిం పర్సనల్ చట్టంలో మార్పు చేయాలని ప్రభుత్వ ఆలోచిస్తున్నదంటూ ప్రచారమైన వదంతులను ఖండించారు.

ఎన్నికలు రానున్న తొలిరోజుల్లో కొందరు స్వప్రయోజనపరులు యిలాంటి వదంతులు ప్రచారాలకు ఒడిగట్టడం దురదృష్టకరమని ఆమె చెప్పారు.

ముస్లింల పర్సనల్ చట్టం గురించి కొందరు సభ్యులు పార్లమెంటులో ప్రశ్నలు అడిగారనీ, ఈ విషయంలో కేంద్రం రాష్ట్రప్రభుత్వాలను చివరి కొత్త సమాచారం తెలుసుకున్నదనీ, ఇదంతా అంతమాత్రమేనని ఆమె వివరించారు.

రాజస్థాన్ ఎన్నికల ప్రచారోద్యమం

ఒక్కరోజులో రాజస్థాన్‌లోని కోటా, బన్సార్, ఉదయపూర్, చిత్తూర్‌ఘడ్, భిల్వారాలలో ప్రధాని కాంగ్రెస్ ప్రచార సభలలో ప్రసంగించటంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం తీవ్రరూపం ధరించింది. వ్యక్తులనుబట్టికాక, పార్టీని, దాని కార్యక్రమాన్ని పరిశీలించి వోటు చేయవలసిందని ప్రధాని ఆ సభలలో ప్రజలనుద్బోధించారు.

రాజస్థాన్‌లో స్వతంత్ర, జనసంఘ పార్టీలు, మాతనంగా ఏర్పడిన జనరాంకాంగ్రెస్ ప్రతిఘటనవల్ల కాంగ్రెస్ చాలా తీవ్రమైన సవాలును ఎదుర్కొనవలసి వస్తున్నది.

ఎన్నికలు రానున్న తొలిరోజుల్లో కొందరు స్వప్రయోజనపరులు యిలాంటి వదంతులు ప్రచారాలకు ఒడిగట్టడం దురదృష్టకరమని ఆమె చెప్పారు.

ముస్లింల పర్సనల్ చట్టం గురించి కొందరు సభ్యులు పార్లమెంటులో ప్రశ్నలు అడిగారనీ, ఈ విషయంలో కేంద్రం రాష్ట్రప్రభుత్వాలను చివరి కొత్త సమాచారం తెలుసుకున్నదనీ, ఇదంతా అంతమాత్రమేనని ఆమె వివరించారు.

చైనా ఆరోపణ చాగ్లా చేఖండన

ఆగ్నేయాసియాలో సమిష్టివిపణి ఏర్పాటుపై

జకార్తా, జనవరి 19: చైనాకు ప్రతిష్ఠంభన కల్పించటానికి ఒక సమిష్టివిపణిని నెలకొల్పుటకు భారత్ ప్రయత్నిస్తున్నదన్న చైనా ఆరోపణను భారత విదేశాంగమంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా నేడు ఖండించారు.

ఇండోనేషియాలో 4 రోజులు పర్యటన పూర్తిచేసి నమీదట విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ చాగ్లా పైవిధంగా అన్నారు.

ఆసియా పొరుగు దేశాలపై చైనా సైనికంగా దాడి చేయటానికి ప్రయత్నించదుగానని, రాజకీయ ఆర్థిక విధ్వంస చర్యలను కొనసాగిస్తుంది అని శ్రీ చాగ్లా పేర్కొన్నారు. ఇండోనేషియా నాయకులకు "పూర్తిగా ఇదే విధమైన అభిప్రాయాలు" ఉన్నవని ఆయన అన్నారు.

తాము జరిపిన సంభాషణలు ఉభయ దేశాల సంబంధాలను మెరుగుపరచేలక్ష్యంతో జరిగినవన్నారు.

ఇండోనేషియాకు భారత్‌నుంచి రు. 10 కోట్ల ఋణం గురించి ప్రస్తావించి ఈ ఋణం ఇండోనేషియా తన ఇష్టమొచ్చిన రీతిలో ఉపయోగించుకోవచ్చునన్నారు.

ఋణం అందజేయబడిందా? అన్న ప్రశ్నకు శ్రీ చాగ్లా సూటిగా జవాబివ్వలేదు.

విదుత్సామర్థ్య గురించి అడి శాంతియుతంగా పరిష్కరించ కావాలని భారత్ అభిలషిస్తున్నదని తెలిపారు. చైనాకు ఇండాంతరరాకెట్‌లు దేవుగనుక చైనా అద్భుత భావిలో అణుయుద్ధం జరిపే అవకాశం [illegible]

తూ.గోదావరి జిల్లాలో నామినేషన్లు

కాకినాడ, జనవరి 19: కాకినాడ లోక్‌సభ స్థానానికి నేడు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా శ్రీ పి. ఎస్. శర్మ, శ్రీ పి. హెచ్. వీరభద్రరావు, కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ మొసలి గంటి తిరుపతిరావు నేడు నామినేషన్‌లు దాఖలు చేశారు.

కాకినాడ అసెంబ్లీకి శ్రీ వడ్లమాని వెంకటరమణ (జనసంఘ), శ్రీ దంటు భాస్కరరావు (కాంగ్రెస్) నామినేషన్‌లు దాఖలు చేశారు.

తాళ్లరేవు అసెంబ్లీ: శ్రీ ఈరిశెట్టి (కాం), శ్రీ సాకావెంకట్రావు.

నందరు: శ్రీ చెరుకువాడ వెంకటరత్నం (కాం), శ్రీ కె. వేణుగోపాలరావు (కమ్యూ):

పిఠాపురం: శ్రీ మొగలి సూర్యారావు (మితవాద కమ్యూ), శ్రీ యాళ్ల సూర్యనారాయణ (కాం):

పెద్దాపురం: శ్రీ కొండపల్లి కృష్ణమూర్తి (కాం), శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి (మితవాద కమ్యూ):

అనపర్తి: శ్రీ పాలచర్ల వనరామన్న (మితవాదకమ్యూ), శ్రీ వల్లూరి రామకృష్ణ చౌదరి (కాం) శ్రీ గొలుగూరి వెంకట్రాది, శ్రీ గొలుగూరి బాపిరాజు, శ్రీ గోవిందరాజుల సూర్యనారాయణ (ఇండిపెండెంట్లు),

రాజమండ్రి లోక్‌సభకు డాక్టర్ డి. ఎస్. రాజా (కాం), శ్రీ బండారు శ్రీనివాసమూర్తి [illegible]

రాయ్‌పూర్‌నుంచి కపలానీ పోటీ

బస్సర్ సంఘటనలు కారణమని ఆచార్యుని వివరణ

రాయపూర్, జనవరి 19—గత మే నెలలో బస్తర్‌లో జరిపిన సంఘటనలు, రాయ్‌పూర్ నుంచి పోటీ చేయవలసిందిగా ప్రతిపక్షాలు సందేశ అభ్యర్థనాన్ని తమచే అంగీకరింపజేసినవని, బస్తర్‌లో లోక్‌సభ నియోజక వర్గాన ఉన్నట్టలయితే అక్కడినుంచే పోటీకి పుండేవారమని, ఆచార్య కృపలానీ నిన్న ఇక్కడ అన్నారు.

నిన్నరాత్రి ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తమసమస్యలపరిష్కారాలని జన సంఘం విస్మరించుకున్నదే లేదో చెలియదనీ, తమ పోటీ కాంగ్రెస్‌తోనే కాని జన సంఘంతో లేదని శ్రీ కృపలానీ అన్నారు.

రాయ్‌పూర్‌నుంచి కాంగ్రెస్ గెలవటం ఖాయమనీ, అందువల్ల అక్కడినుంచి పోటీ చేయవలసిందని మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా తమకొక లేఖ వ్రాశారనీ, తమ వోడిపోతే అప్రతిష్ఠ పొందుతారని ఆయన పేర్కొన్నారనీ చెబుతే, తమ ప్రతిష్ఠ మీద ఆయనకంత శ్రద్ధవుంటే కాంగ్రెస్ అభ్యర్థిని ఉపసంహరించవచ్చునని శ్రీ కృపలానీ అన్నారు.

రాయ్‌పూర్‌నుంచి కాంగ్రెస్ గెలవటం ఖాయమనీ, అందువల్ల అక్కడినుంచి పోటీ చేయవలసిందని మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా తమకొక లేఖ వ్రాశారనీ, తమ వోడిపోతే అప్రతిష్ఠ పొందుతారని ఆయన పేర్కొన్నారనీ చెబుతే, తమ ప్రతిష్ఠ మీద ఆయనకంత శ్రద్ధవుంటే కాంగ్రెస్

గుడివాడకు మంచినీటి సరఫరా పథకం

మొదటిదశ నిర్మాణానికి కేంద్రమంత్రి డా॥ కె. ఎల్. రావు ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, జనవరి 18 : రు 28.59 లక్షల ఖర్చుతో నిర్మించబడిన గుడివాడ మంచినీటి పథకం ప్రభుత్వ రంగ కేంద్ర ప్రభుత్వ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డా. కె.ఎల్. రావు నేడు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ పనిచ్చుటలో లాలూకా ఆఫీసు స్థిరాదాయంలో ఏర్పాటైన సభకు రాష్ట్ర మద్య నిషేధ శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు.

డా. కె. ఎల్. రావు మంచినీటి పథకం ప్రభుత్వ రంగ నిర్మాణానికి ప్రారంభోత్సవం తరువాతగా ఇలా అన్నారు : "గుడివాడ, నిజయవాడకు 25 మైళ్ల దూరంలోనే ఉన్నా, 50 శాతం జనాభాగల ఈ పట్టణానికి ఇంత వరకు మంచినీటి పథకం లేదని నాకు తెలియదు. ఇది చాలా విచారకరమైన విషయం.

తాను పథకం ఏర్పాటు చెయ్యకుండా మంచినీటి పథకాన్ని అమలు చేయటం, నాలు గేళ్ల ప్రభుత్వమంటే దాన్నే నిర్మించటం వంటివుంటుంది. పురపాలక సంఘం ప్రజలపై 16 శాతం మంచినీటి పన్ను విధించటం న్యాయం కాదు. మంచినీటి విషయంలో అమలు ఖర్చుల మార్జాలే మూలు చెయ్యాలి. పురజనులకు పరిశుభ్రపరిచిన నీటిని సరఫరా చెయ్యటం అత్యావశ్యకం. మురుగు సమస్యలు కూడా అత్యావశ్యకం. మురుగు నీరు ప్రజల ఆరోగ్యం అమలు చెయ్యక పోతే దోమల వ్యాప్తి లోగాలు ప్రబలుతాయి. ప్రజలు ఈ ప్రాథమిక అవసరాలు సమకూర్చేందుకు పురపాలక సంఘం తీవ్రతరమైన సమస్యలు నుంచి గాని, ప్రజల నుంచి గాని బుణం పొందగలదు."

పురపాలక సంఘం ప్రత్యేకాధికారిగా వ్యవసాయశాఖ ఆరోగ్యశాఖాధికారి శ్రీ టి. మదనరావు డా. కె. ఎల్. రావుకు వివరిస్తూ మాట్లాడుతూ, ఇప్పుడు పూర్తి అయిన మంచినీటి పథకం ప్రభుత్వ రంగ నిర్మాణం వల్ల పట్టణంలో మూడవ వంతు జనానికి మాత్రమే ప్రయోజనం కలుగుతుందని, రు 16 లక్షల వ్యయంతో రెండవ దశ నిర్మాణం జరిగినప్పుడే పట్టణ జనులందరికీ మంచి నీటి సరఫరాలు ఏర్పడగలవని తెలిపారు. ఈ పట్టణానికి మురుగునీరు పారుదల పథకం అమలు చేయటం అవసరమని తెలుపుతూ, ఇందుకుగాను 40 లక్షల ఖర్చు కాగలదని, ఇందులో తమ పథకాన్ని అమలు చేయాలని సంకల్పించిన, మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రభుత్వం తమకు ఆదరణతో బుణం సమకూర్చుతుందని వివరించారు. గుడివాడ—కపిపాడు రోడ్డులో రైలుకట్టపై హార్బర్ బ్రిడ్జి నిర్మించటం ఆవశ్యకమని పేర్కొంటూ, ఇందుకు తమ పలుకుబడిని వినియోగించి దా. కె. ఎల్. రావుకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజారోగ్య శాఖా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కాసుతున్నాయుడు ఈ పట్టణ నీటి పథకానికి సంబంధించి ముఖ్య విషయాలు తెల్పారు.

జిల్లా కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్, పలువురు ఇతర ప్రముఖులు పథకం పోజ ఆయ్యారు. శ్రీమతి మునుసూరి కుమారిదేవి, నీటి కార్యక్రమానికి జ్ఞాపక చిహ్నంగా పాడ్ వర్క్స్ ఎదుట ఒక మొక్కను నాటారు.

మున్సిపల్ ఇంజినీర్ శ్రీ కె. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

—:o:—

మాచ్ ఖండ్ దిల్ కి పడవ గల్లంతు

అనేక మంది గంగపాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 18: గత శనివారం వారు విశాఖపట్నం జిల్లాలో కుమ్మరి పుట్టు గ్రామం నుంచి [illegible] ఆదివారం ఉదయం [illegible] ఆయుధాలు [illegible] ఆదివారం [illegible] ఆయుధాలు [illegible] ఆదివారం [illegible] ఆయుధాలు [illegible] ఆదివార

గంటల పంచాంగం

శ్రీ పరాభవనామ సం. పౌషమాసం శు. పక్షం
1967 సం. జనవరి 20: శుక్రవారం. శుక్ల: నవమి: సా. 4.19 భరణి రా. 8 57, శ్రీ. వర్జ్యం: 6.55 వరకు.

1967 సం. జనవరి 21 శనివారం. శుక్ల: దశమి సా 5.3: కృత్తిక, రా. 10.35, వర్జ్యం: సా. 9.46, దుర్ముహూర్తం 11.28 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి పేయకునికి
పరాయణము పరమ ధర్మ పథములు కెల్లన్.
(మహాభారతము)

శ్రీ పరాభవనామ సం. పుష్య శుద్ధ నవమి: శుక్రవారం

చైనాలో కల్లోలంలోకి కొత్త విషయాలు

—:o:—

ఇప్పుడిప్పుడు చైనాలో సాగుతున్న కల్లోలాన్ని గురించి కొత్త విషయాలు బయటికి వస్తున్నాయి అవి విచిత్రం గాను, అద్భుతంగానుకూడా ఉన్నాయి. మావో వర్గం ఉన్నదంటే ఆ వర్గం ఆధిపత్యం ఇప్పుడు చైనాలో రెండు పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమై ఉన్నదనీ, ఆ రెండు నగరాలు పెకింగ్, షాంఘైలని పరిశీలకులు భావిస్తున్నారు తక్కిన చైనాకీలక నగరాలన్నీ షావోచీవర్గం చేతుల్లోను, మావో వ్యతిరేకుల చేతుల్లోను ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ పరిస్థితిలో మనం లిన్‌పియావో "విప్లవ సిద్ధాంతం" యొక్క వైపరీత్యాన్ని పరిశీంచ వచ్చు. లిన్‌పియావో సర్వ ప్రపంచం లోని, "పెకింగ్ కమ్యూనిస్టులకు" ఒక సిద్ధాంతాన్ని అందజేసి ఉన్నారు. దాని ప్రకారం "ఎల్లెలువెళ్ళి పట్టణాలను పట్టుకోవాలి". ఇప్పుడు చైనాలో సాగుతున్న కల్లోలంలో పల్లెలు పోయి పట్టణాలే "సాంస్కృతిక విప్లవము" వైపరీత్యాన్ని ఎదిరించి నిలువడం జరుగుతున్నది. అంటే అర్థం ఏమిటి? మావో వర్గం "గతం" నుంచి "వర్తమానం" లోనికి రాలేక పోతున్నదని, "గతం" తో వర్తమానాన్ని కొట్టి వేద్దామని చూస్తున్నదని అర్థం.

అంతేగాక ఈ చైనా కల్లోలంలో ఇంకో విషయం కూడా వ్యక్తం అవుతున్నది చైనాలో పూర్వపు పోరాటం కమ్యూనిస్టు పార్టీ-తక్కిన యితర వర్గాలను కట్టుకొని, తన పునాదిని విస్తరింపచేసుకొంటూ ఎరి చేసింది. ఇప్పుడుమావోకు అడుకుదిరివస్తున్నట్లు లేదు ముందు ఆయన తనకు వ్యతిరేకులని తాను భావించిన వారిందరినీ "సాంస్కృతిక విప్లవ" వ్యతిరేకులని కొట్టిపారవెయ్యాలనిచూచాడు అయితే ఆ అంతరం ఆ వ్యతిరేకులను రెండువర్గాల క్రింద విభజించి — మాధ మికులు — తదితరులు — అని పేరు పెట్టి, మాధ మికులతో చేతులు కలిపి షావోచీని కొట్టి వేద్దామని చూశాడు ఈ "మాధ్యమికులు" ముందు ఇటు అటు ఊగుతూ చివరికి షావోవైపునకు తరిగింపట్లు కనిపించిన పరిస్థితి ఏర్పడినట్లు ఉంది అందు చేతనే షావోచి పెకింగ్ నుంచి బయలుదేరి వేరేచోట నివరం ఏర్పాటు చేసుకున్నారని తెలుస్తుంది.

కాని ఇప్పుడు చైనా నుంచి వచ్చిన వార్తలనుబట్టి చూస్తూ ఉంటే, నూనో ఎత్తులు గట్టిగా పాడుతున్నట్లు కనిపించడం లేదు పైగా ఆయన తన విరోధులను వేటాడడానికి కెవయోగిస్తున్న రెడ్‌గార్డులు సభ్యమైన భాషను, పద్ధతులను కూడా గాలికి వదిలివేసున్నారు. షావోచి భార్యను గురించిన వీరి ప్రచారం పెట్టి అసభ్యంగానే గాక విచారాన్ని పుట్టించేదిగా గూడా ఉంటున్నది. అధికార వ్యామోహాంధకారపు బలుపులో మనుష్యులు ఎట్లా తెరమైన మార్గాలలో ఎట్లా పడిపోయేది ప్రదర్శించడానికి ఈ చైనా కిల్లోలంలో బహుళ ఉదాహరణలు ఇటువంటివి కనిపిస్తున్నాయి

మార్క్సల్ చూటే మీద ఇప్పుడు రెడ్ గార్డులు చేస్తున్న ఆరోపణలు చూస్తే స్టాలిన్ తన కాలంలో లెనిన్ అనుచరుల మీద వచ్చిన ఆరోపణలు జ్ఞాపకానికి వస్తాయి అయితే ఇప్పుడు రష్యాలో జరిగిన సంఘటనకు ఇప్పుడు చైనాలో జరుగుతున్న సంఘటనలకు ఒక్క తేడా కనిపిస్తున్నది. స్టాలిన్ తన్ను తాను తప్ప మరింకొకరిని విశ్వసించ లేదు. మరింకొకరిమీద ఆధారపడి లేదు. ఇప్పుడు మావో అట్లా కాదు మావో మార్క్సల్ లిన్‌పియావో మీద ఆధారపడుతూ, తన భార్యను రాజకీయ రంగంలోనికి దింపుతున్నాడు. ఇవి స్టాలిన్ చేయని పనులు. మావో పద్ధతిలో దౌర్బల్యం అంతా ఇప్పటనే ఉంది.

ఏ రోజున షావోచి, తాను పూర్వం చెప్పి ఉన్న "ఒప్పుకోలు" ఉపసంహరించుకొని పెకింగ్ నుంచి తప్పించుకొని పోయారో, ఆ మరుక్షణంలోనే చైనాలో అధికారం కోసం నిజమైన పోరాటం - అనగా అంతర్యుద్ధం—ప్రారంభం అయింది. ఈ యుద్ధంలో ఎవరు నెగ్గుతారు అన్నది వేరే సమస్య. ఇది ప్రపంచంలోని, ముఖ్యంగా భారతదేశంలోని "చైనా పద్ధతి కమ్యూనిస్టులకు" లకు, ఇతర కమ్యూనిస్టులకు గూడా చిక్కు పరిస్థితిని తెచ్చిపెట్టింది కమ్యూనిస్టులు అధికారంలోకివస్తే, సడిచే పద్ధతులు ఎట్లా ఉంటేదీ, ప్రపంచానికి రెండోసారిగా ఈ చైనా చరిత్రతో విదితం అవుతున్నది. అంతర్యుద్ధాలు - అనాగరికమైన ఉపాయాలు, తిట్టు విత్తం - కమ్యూనిజం అయిపోతున్నది. కమ్యూనిస్టులు చేసే ఎత్తులు, వారి సిద్ధాంతాలు, వారికి ఉండే ఔదాసీన్యం అన్నీ బట్టబయలు అయిపోతున్నాయి ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాలకు స్టాలిన్ రష్యా మొదటి పెద్దరికి క్రింద అయితే, ఇప్పటి చైనా రెండో పెద్దరికి క్రింద అవుతున్నది. ఈ పరిణితిని, ఈ పరిణతిని భారత దేశం ఇప్పుడు ప్రధానంగా గమనించ వలసి ఉంది. మన దేశంలో కమ్యూనిస్టులు తాము ఏదో అభ్యుదయ వాదులమని చెప్పుకుంటున్నారు కాని ఆ అభ్యుదయం ఎంత అయోమయమో చైనా పరిణతి నిరూపిస్తున్నది సర్వ దేశాల ప్రజాస్వామ్యవాదులకు పెద్దరికి గా నిలుస్తున్నది

అల్బుకెర్, జనవరి 19: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆకాలీదళాలు రెండూ ఏకం కావాలని కోరుతూ, సంఘ్ ఆకాలీదళానికి చెందిన కొంతమంది సభ్యులు ద్వారా ప్రజాంధ్ర కమిటీ సభ్యులు కొందరు సంఘ్ పార్టీ ఆకాలీదళ కార్యక్రమాల ముందు నిరసనపత్రం ప్రదర్శించారు.

ఎన్నికలకు వ్యయం పెరుగుదల: వివిధ పార్టీలకు నిధుల కొరత

న్యూఢిల్లీ, జనవరి 19: ఎన్నికల ఖర్చులు 1962 నాటికంటే ఇప్పుడు బాగా పెరిగినవని అనేక రాజకీయ పార్టీ నాయకులు పేర్కొన్నారు.

ఎన్నికల ఖర్చులు సుమారు ఏ మేరకు పెరుగుతూ వివిధ పార్టీల ప్రతినిధులు వూహించలేదు.

కాని స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. పసాని ఇలా చెప్పారు: "క్రితం దటి పారి జరిగిన సాధారణ ఎన్నికల కంటే, ఈ సారి జరిగే ఎన్నికకు వివిధ పార్టీల వారికి 35 నుంచి 40 శాతం వరకు అదనంగా ఖర్చవుతుంది."

ప్రచార సాధనాల ముద్రణ, రవాణా, ప్రచారం చేసే వారికిచ్చే గౌరవ భత్యం, సభలకు, లౌడ్‌స్పీకర్లకు వెళ్లినచో అద్దె— ఇవన్నీ కూడా గతంలోకంటే ఇప్పుడు బాగా పెరిగాయి. పైగా, చాలా పార్టీలు తమ అభ్యర్థులు ఎన్నికలకుగాను లోగడకంటే ఎక్కువ ఖర్చు చేయాలని కోరుతున్నా

ఎన్నికల ఖర్చులు పెరగడానికి అనేక కారణాలు వెల్లడించబడినాయి. వీటిలో మొట్టమొదటి కారణం ఏమంటే కాంగ్రెస్ పార్టీ గతంలోకంటే ఇప్పుడు బాగా బలాన్ని పుంజుకుని ప్రతిపక్షాలకు చెందిన అభ్యర్థులు భారీ చందమే. అందుచేత డబ్బు ఖర్చు పెట్టి, ప్రచారం కూడా ముమ్మరంగా కొనసాగిస్తే వోట్లు రాబట్టుకొనడంలో ఎక్కువ ఫలితాలు సాధించ వచ్చునన్న అభిప్రాయం కూడా ప్రతిపక్ష అభ్యర్థులలో ఏర్పడింది.

ఇక కాంగ్రెసు అభ్యర్థులలో అధిక సంఖ్యాకులు ఏమనుకుంటున్నారు? తమ సీట్లు నిలబెట్టుకోవాలంటే గత ఎన్నికలలో కంటే ఈ సారి మరింత ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టాలని, మరింత గట్టి కృషి చేయడం అవసరమని భావిస్తున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకు, వ్యక్తిగత అభ్యర్థులకు కావలసిన ఆర్థిక సహాయం అందజేయడంలో ఎ. ఐ. సి. సి. తన నిస్సహాయ స్థితిని ప్రకటించడంవల్ల కాంగ్రెసు అభ్యర్థుల ఆర్థిక సమస్యలు పెరిగాయి.

1957లో కాంగ్రెసు పార్టీ ఎన్నికల నిధికి 60 లక్షల రూపాయల వితరాలు లభించగా, ఈ నిధి 1962 నాటికి 30 లక్షలకు, ఇప్పుడు 5 లక్షలకు తగ్గిపోయింది. దీన్ని ప్రచార సాధనాల ముద్రణకు కేటాయించారు.

ఇక పి. సి. సి. ల విషయం, అనేక ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలు అభ్యర్థుల సెక్యూరిటీ డిపాజిట్ల ద్వారాను, దరఖాస్తు రుసుముల ద్వారాను, ఎన్నికలకూపన్ను విక్రయించడం ద్వారాను సమాలయ్యే సొమ్ము పైనే ప్రధానంగా ఆధారపడుతున్నాయి. కొన్ని రాష్ట్రాలలో అయితే పార్టీ టిక్కెట్టు కోసం దరఖాస్తు పెట్టిన ప్రతి ఒక్కరు వెయ్యి రూపాయలు విలువ చేసే కూపన్ పుస్తకాలు కొనవలసి ఉంది.

అనేక సందర్భాలలో కూపన్లను ప్రజలకు విక్రయించడం ద్వారా డబ్బు సమాలు చేయడానికి బదులు అభ్యర్థులు తమ వ్యక్తిగత డబ్బు చెల్లించడానికే సిద్ధపడుతున్నారు.

పై విషయాలను దృష్టిలో పెట్టుకుని అనేక ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలు వివిధ రకాలుగా ఎన్నికల నిధులు ఏర్పాటు చేసుకున్నాయి. పి. సి. సి.లు ఈ నిధి నుంచే ప్రచారానికి, రవాణాకు, ఎన్నికల గుర్తుగల బ్యాడ్జీలు కొనడానికి, పతాకాలకు ఖర్చు పెడుతున్నాయి.

మరి కొన్ని రాష్ట్రాలలో అయితే, ఆర్థిక వనరులు పరిమితంగా ఉన్న అభ్యర్థులకు ముఖ్యంగా రిజర్వుడు సీట్లలో పోటీ చేస్తున్నవారికి స్వల్ప మొత్తాలను సహాయం చేస్తున్నాయి.

కొన్ని రాష్ట్రాలలో పి. సి. సి.లు పారిశ్రామిక వేత్తలకు, ఇతర ధనవంతులకు పార్లమెంటరీ టిక్కెట్లు ఇచ్చాయి. పార్టీ ఎన్నికల ఖర్చులను, ముఖ్యంగా అధికారిక పార్టీలలో ఉన్న అసెంబ్లీ అభ్యర్థుల కన్నా ఎన్నికల ఖర్చులను భరించాయంటే షరతులపై ఏరికో టిక్కెట్లు ఇవ్వబడినాయి.

1957 లోను, 1962లోను జరిగిన ఎన్నికలలో పి. సి. సి.లు వసూలు చేసిన మొత్తం విధిలో సగభాగం ఎ. ఐ. సి. సి. సమకూర్చింది. అంతే గాక ఎన్నికల ప్రచారంలో పి. సి. సి.లకు తోడ్పడేందుకు జీపులు కొన్నది. చిన్న రాష్ట్రాలలో పి. సి. సి. లకు కార్లు కొని అంద జేసింది.

1957 ఎన్నికలలో ఎ. ఐ. సి. సి. 25 0 జీపులను ప్రచార రంగంలోకి దింపింది. 1962లో సుమారు జీపులు ఇందు కోసం వినియోగించింది. కాని ఈ సారి మాత్రం జీపులు, కార్లు స్వయంగా సమకూర్చుకోవలసిందిగా పి. సి. సి. లకు సలహా ఇచ్చింది.

కాంగ్రెసు పార్టీ గడచిన ఎన్నికలలో వలె పి. సి. సి. లకు ఇప్పుడు ఎక్కువ ఆర్థిక సహాయం చేసే స్థితిలో లేదు. ఈ పరిస్థితిని అనేక మంది కాంగ్రెసు అభ్యర్థులు గమనించి ఎన్నికల ఖర్చులు స్వయంగా భరించడానికి పూనుకున్నారు.

కాంగ్రెసులో పెరుగుతున్న చీలికలు

ఈ సారి ఎన్నికలు వచ్చే సరికి కొట్టవచ్చినట్లు కనుపడుతున్న ముఖ్య పరిణామం ఏమిటంటే కాంగ్రెసు పార్టీ ముక్కలుగా చీలి పోవడం, ఈ చీలికలు మరింత విస్తృతం కావడం. ఈ పరిణామం పెక్కు మంది అభ్యర్థులలో ఆందోళనకు కారణమైంది. అనేక మంది వాయకులు తమ అధికారాన్ని నిలబెట్టుకోడానికి గాని లేక అధికారం చేపట్టడానికి గాని పార్టీ వామపక్షాలను సంపాదించడంలోనే గాక, వారికి ఆర్థికంగా కూడా సహాయ పడటంలో తమ అనుయాయులకు తోడ్పడుతున్నారు.

ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, బీహార్ మరి కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసులోని కుటవాయకులు తమ వర్గానికి చెందిన అభ్యర్థుల కయ్యే ఎన్నికల ఖర్చులు భరిస్తున్నారు. కొన్ని రాష్ట్రాలలో పి. సి. సి.లు డబ్బు అనధికారంగా ఉప్పు అభ్యర్థులకు 2 నుంచి 4 వేల రూపాయల వరకు సహాయం చేస్తున్నవి.

ఒక కేంద్రపాలితరాష్ట్రంలో బ్యాడ్జీలు, పతాకాలు, ప్రచార సాహిత్యం పి. సి. సి. అందజేస్తూ, పార్లమెంటు అభ్యర్థులు ప్రతి ఒక్కరూ తమ తమ నియోజక వర్గాలలో అసెంబ్లీ సీట్లకు పోటీ చేస్తున్న వారికి వెయ్యి రూపాయల చొప్పున నిధిగా సహాయం చేయాలని కోరింది.

వోట్లు కొనే పద్ధతి సర్వ సామాన్యమైనట్లు కనిపించదు. చాలా మంది అభ్యర్థులు, ముఖ్యంగా రాజస్థాన్‌లో వోటర్లను బలవంతపెట్టి ప్రచారాన్ని అప్పుడే ప్రారంభించారు.

రాజస్థాన్‌లో ఒక లోక్‌సభ అభ్యర్థి ఇలా చెప్పారు: "నేను నా నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలో ఒక పక్కాలు భవనానికి వోట్లు తీసుకు వెళ్లారు. ఆ పక్కాలకు పై కప్పు పాతబడి పోయింది. కొత్త దాన్ని వేసుకోవాలని కోరారు. అందుకు నేను లంగీకరించి వెంటనే వెయ్యి రూపాయలు సహాయం చేశాను."

ఎన్నికలకైన ఖర్చులో దీన్ని జతచేసి తిరిగి రాబట్టేందుకు ప్రయత్నిస్తారా అని ప్రశ్నించగా ఆయన ఇలా సమాధానమిచ్చారు.

ఇటువంటి ఖర్చులు కూడా ఎలా కలవగలం. ఈ ఖర్చులు నా సంస్థ ధర్మ ఖాతాలోకి పోతాయి.

"మీరు ఎన్ని జీపులు రంగంలోకి దింపుతున్నారు?

"16 జీపులు. రాజస్థాన్‌లో ఇతర కాంగ్రెసు అభ్యర్థుల పడవుకు పైగానే జీపులు వినియోగిస్తున్నారు."

స్వతంత్రపార్టీ

ఈ పార్టీ తన సానుభూతిపరులు ఇచ్చే విరాళాలపైనే ఎక్కువగా ఆధార పడుతోంది. పార్టీ సాధారణ సభ్యుల సంఖ్యలోనే లోజుకు పెరుగుతోంది. ఢిల్లీ, బొంబాయి, అహ్మదాబాద్, మద్రాసులలో పెక్కు మంది వాణిజ్యవేత్తలు స్వతంత్ర పార్టీనే బలపరుస్తున్నారు.

సుమారు పన్నెండు మంది స్వతంత్ర పార్టీ పార్లమెంటు అభ్యర్థులు కేంద్ర కమిటీ నుంచి ఒక్క పైసా కూడా పుచ్చుకోకుండా ఎన్నికల ఖర్చు రూపాయలు తామే భరిస్తున్నారు. పార్టీ [illegible] పోటీచేస్తున్న తమ అభ్యర్థులకు 0 వేల రూపాయల చొప్పున సహాయం చేయాలని కేంద్ర కమిటీ నిర్ణయించింది.

ప్రతి పార్లమెంటరీ నియోజక వర్గంలోను పూర్తి కాలం పని చేసే కార్య కర్తలు జీతభత్యాలను పార్టీ కేంద్ర కమిటీయే పూర్తిగా భరాయిస్తుంది. కార్యకర్తలకు నెలకు 300 నుంచి 3 0 రూపాయల వరకు జీతమిస్తారు. ఇతర ఖర్చులను రాష్ట్ర కమిటీలు భరిస్తాయి.

ఈ ఖర్చులుగా పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్నికల ప్రచారానికి పెద్ద ఎత్తున మొత్తాలు ఖర్చు పెడుతున్నది.

ప్రచార సాహిత్యం, కరపత్రాలు, పోస్టర్లు, కార్టూన్లు గాక, సినిమా స్లైడ్‌ల ద్వారా ప్రచారం కూడా ప్రారంభించారు. ఇంగ్లీషు, తదితర ప్రాంతీయ భాషల పత్రికలలో స్వతంత్ర పార్టీ తన ప్రచారానికి సంబంధించిన పెద్ద ఎడ్వర్‌టైజుమెంట్లు ప్రారంభించింది. అవి ఇప్పటికే విడుదలైనాయి కూడా.

జనసంఘం

జన సంఘం కూడా పార్టీ సానుభూతిపరుల విరాళాల మీదనే ఎక్కువగా ఆధారపడుతోంది. పట్టణ ప్రాంతాలలోని మధ్య తరగతివారు, ఉత్తరాదిలోని వ్యాపార వర్గాలలోను తమ పార్టీకి గట్టి పునాదులు కలవని జన సంఘం నాయకులు చెబుతున్నారు. ఈ పార్టీకి చెందిన కార్యకర్తలలో చాలా మంది ఆర్. ఎస్.ఎస్.కు చెందిన వారే.

ఇక పోతే ఉభయ కమ్యూనిస్టు పార్టీలు వారు ఎన్నికల ప్రచారానికి ఏ విధంగా డబ్బు సమకూర్చుకుంటున్నారో చెప్పడం కష్టం.

ఇతర పార్టీలకంటే తామే తక్కువ ఖర్చు చేస్తామని అతివాద మితవాద కమ్యూనిస్టులు అంటున్నారు. వీరిద్దరికీ క్రేడ్ యూనియన్లు, కిసాన్ సభలే ఆధారం.

ఉభయ కమ్యూనిస్టు పార్టీలు తమ పత్రికల ద్వారా ఎన్నికల నిధికి గత కొన్ని వారాలుగా విజ్ఞప్తులు చేస్తున్నాయి. తమ రాబడిలో కొంత భాగాన్ని ఎన్నికల నిధికి విరాళంగా సమర్పించాలని, సానుభూతిపరుల నుంచి విరాళాలను సేకరించాలని పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశాయి.

మిగతా వారు పక్షాలలో ప్రజా సోషలిస్టు, సంయుక్త సోషలిస్టు పార్టీలు తమ కున్న పరిధిలో పెద్ద మొత్తాలు ఖర్చు పెట్టడానికి పూనుకున్నాయి. పి. ఎస్. పి. లక్ష రూపాయల ఎన్నికల నిధి సేకరిస్తోంది.

ఇదిగాక రాష్ట్ర జిల్లా కమిటీలు తమ తమ ప్రాంతాలలో ఎన్నికల నిధి సమాలు చేయాలని కేంద్ర కమిటీ కోరింది.

(యు. ఎన్. ఐ.)

ఎన్నికల్లో పెద్ద పార్టీల ఓటు పై చిన్న పార్టీల ప్రభావం

196 -1957 ఎన్నికల ఫలితాల సమీక్ష

న్యూఢిల్లీ, జనవరి 19: దేశంలో రాజకీయ పక్షాలు, బృందాలసంఖ్య అధికముగా ఉనున్నట్లు ప్రజలలో ఆక్షేపణ కనిపిస్తున్నదున ఎన్నికలలో పెద్ద పార్టీల వోట్లపై ఇండిపెండెంట్లతోపాటు ఈ చిన్న చిన్న బృందాల ప్రభావము ఎంతవరకు ఉన్నదీ ఒకసారి గమనిద్దాం.

గత జనరల్ ఎన్నికలలో చిన్న పార్టీలు, ఇండిపెండెంట్లు లోక్‌సభకు 716 మందిని, రాష్ట్ర శాసనసభలకు 5112 మంది అభ్యర్థులను నిలబెట్టగా లోక్‌సభకు 54 గురు, శాసనసభలకు 440 మంది నెగ్గారు. వోటింగ్ శాతముసరాసరిగా 21, 51, 13.82గా ఉంది. (ఈ అంకెలు రిపబ్లికన్‌పార్టీ హిందూ మహాసభ, రాష్ట్రీయ పరిషత్, ఫలానా రాష్ట్రములో పరిగణి పబడిన పార్టీలు, రిజిస్టర్ లేనివారు, ఇండిపెండెంట్లకు సంబంధించిన వి గా ఉంటున్నాయి.)

రెండవ జనరల్ ఎన్నికలలో ఇతర పార్టీలు, ఇండిపెండెంట్లు (కాంగ్రెసే పి.ఎస్.పి., కమ్యూనిస్టు, జనసంఘం మినహా) లోక్‌సభకు 601 మంది అభ్యర్థులను, అసెంబ్లీలకు 4 9 6 [illegible] నిలబెట్టారు. వీరిలో లోక్‌సభకు 26.96 శాతం వోటింగ్‌లో 73 మంది, 3.29 శాతం వోటింగులో71 మంది నెగ్గారు.

1962 లో రిపబ్లికన్‌పార్టీ 68 అభ్యర్థులను, హిందూమహాసభ 38 రాష్ట్రీయ పరిషత్ 41 మందిని లోక్‌సభకు నిలబెట్టి పరాజయం పొందారు, ఒకటి, రెండు స్థానాలు గెల్చుకున్నారు. మొత్తము 4.08శాతం వోట్లు సంపాదించుకున్నారు. మరో రెండు రిజిస్టర్ అయిన పార్టీలు 65 గురిని నిలబెట్టి 20స్థానాలను,, పరిగణింపలేని పార్టీలు 24 గురిని నిలబెట్టి 8 స్థానాలు, ఇండిపెండెంట్లు 480 మందిని నిలబెట్టి 20 స్థానాలను గెల్చుకున్నారు. వీరందరికి పోలైన 17.43 శాతములో 11.08 శాతం వోట్లు ఇండిపెండెంట్లకే లభించాయి.

రాష్ట్ర శాసనసభలకు పోటీలో 2842 స్థానాలకు 3888 ఇండిపెండెంట్లు 4.02 శాతం వోట్లతో 246 స్థానాలు సంపాదించారు. వివిధ పార్టీలు గెల్చుకున్న స్థానాలు పోటీచేసిన స్థానాలు అలావున్నాయి. (బ్రాకెట్‌లోని అంకె పోటీచేసిన స్థానాలను తెలుపుతుంది. రిపబ్లికన్ 11 (301) హిందూ మహాసభ 8 (176) [illegible] 13 (166), ఇతర [illegible] పార్టీలు 117 (378). పరిగణించని పార్టీలు 45 (203).

లోక్‌సభకు పోటీచేసిన స్థానాలతో పోలిస్తే ఈ పార్టీలు కోల్పోయిన డిపాజిట్లు ఇలా ఉన్నాయి. (పోటీచేసిన స్థానాలు బ్రాకెట్లలో ఇవ్వబడినవి.) రిపబ్లికన్ 35 (68) హిందూ మహాసభ 31 (38), పరిషత్ 34 (41) పరిగణించిన (ఇతర పార్టీలు7 (65), పరిగణించబడని పార్టీలు 8 (24), ఇండిపెండెంట్లు 379 (480).

అసెంబ్లీకి: రిపబ్లికన్ 21 (301), హిందూ మహాసభ 146(176)పరిషత్125(166), పరిగణించిన ఇతర పార్టీలు9 (378), పరిగణించబడని పార్టీలు 96 (203), ఇండిపెండెంట్లు 3076 (3888).

కాంగ్రెసు, పి.ఎస్.పి., కమ్యూనిస్టు జనసంఘం మినహా రాష్ట్రీయపార్టీ ఇతర పార్టీలు ఇండిపెండెంట్లకు 1957 పోటీలో లోక్‌సభకు, శాసనసభలకు పోలైన వోట్లు:

ఆంధ్ర : 32.85, 46.79 శాతం.
అస్సాం : 18.10, 26.80 శాతం.
బొంబాయి : 33, 37.18 శాతం.
కేరళ : 20 50, 16.09 శాతం.
మధ్యప్రదేశ్ : 17.43 25.47 శాతం.
మద్రాస్ : 39.77, 44.62 శాతం.
పంజాబ్. 21.86, 30 58 శాతం.
ఒరిస్సా : 39 71, 42.94 శాతం.
పంజాబ్ : 15.30 ' 9 08 శాతం.
రాజస్థాన్ : 29.30 43.90 శాతం.
ఉత్తరప్రదేశ్ : 21 91, 29.44 శాతం.
పశ్చిమబెంగాల్ : 25.70, 25.21 శాతం.

అభ్యర్థుల నామినేషనులు

శ్రీకాకుళం జిల్లాలో

శ్రీకాకుళం, జనవరి 19: పార్లమెంటు: శ్రీకాకుళం: శ్రీ బొడ్డేపల్లి రాజగోపాలరావు, (కాంగ్రెసు), సర్దార్ గౌతు లచ్చన్న (స్వతంత్ర పార్టీ), శ్రీమతి గౌతు యశోదాదేవి (స్వతంత్ర పార్టీ డెమ్మో).

పార్వతీపురం పార్లమెంటు: శ్రీ బిడ్డికి సత్యనారాయణ.

బొబ్బిలి—పార్లమెంటు నియోజకవర్గానికి నుంచి ఎవ్వరును వేయలేదు.

అసెంబ్లీ:

శ్రీకాకుళం (ఇ) శ్రీ ఆంధవరపు తవిటయ్య (కాంగ్రెసు), శ్రీ తంగి సత్యనారాయణ (స్వతంత్ర పార్టీ).

ఎచ్చర్ల: శ్రీ నడిమి డి అప్పల నర్సు పాలు వాయుడు (కాంగ్రెసు), డా. గు పా సన్యాసి లింగం (జనసంఘం), శ్రీ దాల్ల సూర్యప్పరి వరపాలురాజు (ఇ), శ్రీ బల్లాడ పాలియప్పుడు రెడ్డి (ఇ),

నరసన్నపేటకు నామినేషన్లు ఇంకా వరకు ఎవరూ వేయలేదు.

పాలకొండ: శ్రీ చౌదరి సత్యనారాయణ చౌదరి (స్వతంత్ర).

పాతపట్నం: శ్రీ పోతుల గున్నయ్య (కాం).

పాలిశెట్టిపురం: శ్రీ చల్లా సూర్యనారాయణ (ఇ), కిలారపు కృష్ణమూర్తి (ఇ), శ్రీ పల్లె సూర్యనారాయణ (ఇ డెమ్మో).

టెక్కలి: శ్రీమతి బెండి లక్ష్మీనారాయణమ్మ (కాంగ్రెసు), శ్రీమతి గౌతు యశోదాదేవి (స్వతంత్ర పార్టీ డెమ్మో), శ్రీ యాగళ్ల విశ్వనాథం (ఇ), శ్రీ అల్లాడ కృష్ణమూర్తి (ఇ డెమ్మో), శ్రీ నెర్రాల రాములు (స్వ.పార్టీ).

చీపురుపల్లి: శ్రీ కోట్ల సన్యాసప్పలనాయుడు (కాంగ్రెసు),

నర్సన్నపేట (ఇ): శ్రీ ముద్దాడ వెంకటప్పలనాయుడు (కాంగ్రెసు), శ్రీ శిమ్మ (జనసంఘం) స్వ.పా), శ్రీ చిన్నాల సత్యనారాయణ (కాం.డెమ్మో).

శ్రీకాకుళం, పాలిశెట్టిపురం పార్లమెంటరీ సీట్లకు శ్రీ ఎన్. సంతానం (కరెక్టర్), శ్రీకాకుళం, ఎచ్చర్ల, నరసన్నపేటకు నియోజకవర్గాలకు శ్రీ ఎన్. సత్యనారాయణ (ఆర్.డి.ఒ.). పాలకొండ, పాతపట్నం, పాలిశెట్టిపురం నియోజకవర్గాలకు జిల్లా అటవీశాఖాధికారి. టెక్కలికి శ్రీ వీరబ్రహ్మాచారి (స్పెషల్ ఆఫీసరు) రిటర్నింగ్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తున్నారు.

పాలకొండకు శ్రీ పిన్నింటి జమ్మయ్య (ఇ) నామినేషన్ చేశారు. (స్వ. వి.)

అతిథి నియోజకవర్గం

తాడేపల్లిగూడెం, ఏ.టి.ఒ.—రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ కె. పి. నాయుడుగారి యెదుట ఈ క్రిందివారు అతిథి నియోజకవర్గానికి నామినేషన్లు దాఖలు చేశారు.

శ్రీ యస్. ఆర్. దాట్ల, శ్రీ భూపతిరాజు వెంకటసుబ్బరాజు, శ్రీ కలిదిండి విజయవర సింహరాజు, శ్రీ కలిగిటి నరసి హనుమార్తి, శ్రీ తాడి విజయగోపాలరావు, శ్రీ రంగిసెట్టి బ్రహ్మయ్య.

తాడేవల్లి గూడెం

రిటర్నింగ్ ఆఫీసర్, శ్రీ కె. పి. నాయుడు శ్రీ టి. వి. సుబ్బారావు, శ్రీ ఎ. ఎస్. అప్పారావు గార్ల ఎదుట ఈ క్రింది వీరు తమ తమ దరఖాస్తులను దాఖలు చేశారు.

శ్రీ అల్లూరి కృష్ణారావు (కాంగ్రెస్), శ్రీ ప్రత్తి కేయ్య (ప్రజాపార్టీ), శ్రీ బిరిగిడి వెంకటనారాయణరావు (స్వతంత్ర), శ్రీ డాక్టర్ కోడే వెంకట్రావు (స్వతంత్ర), శ్రీ ఇ. వి. ఆంజనేయులు (స్వతంత్ర).

విజయనగరంలో

విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గంలో శ్రీ కోబ్బిలిసెట్టి రామారావు (జనసంఘం), శ్రీ కాళ్ళకూరి ఉమామహేశ్వరరావు (జనసంఘం డెమ్మో)లు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ వద్ద తమ నామినేషన్లను దాఖలు చేశారు. బోడవరం నియోజకవర్గానికి శ్రీ ఇరుపకుర్తి సత్యనారాయణ (కాంగ్రెస్). శ్రీ వెతంపు పీలవేల్లి (స్వతంత్ర) నామినేషన్లు వేశారు. (స్వ. వి.)

—:o:—

ఆర్. టి. సి. మేనేజింగ్ కొత్త బోర్డు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రవాణా కార్పొరేషన్ మేనేజింగ్ బోర్డు పునర్నిర్మాణం జరిగింది. అధ్యక్షులు, మరో నలుగురు అధికార సభ్యులు నియమించబడనున్న ఈ బోర్డు జనవరి 11 నుండి తన విధులు నిర్వహిస్తుంది.

పునర్నిర్మించబడిన ఈ బోర్డులో శ్రీయుతులు ఎం.ఎ. అబ్బాసి (ఆర్థిక శాఖ కార్యదర్శి) ఎస్.పి. సింగ్ (భారత ఆయిల్ కార్పొరేషన్) జనరల్ మేనేజరు,) హోంశాఖలో ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శి వి.టి. రామారావు, (పరిశ్రమలశాఖ అదనపు డైరెక్టరు), ఎం.వి. కృష్ణారావు (కృష్ణా జిల్లా), మధ్యనల్గొండ రైల్వే రోడు సూపరింటెండెంట్, దక్షిణ రైల్వే డిప్యూటీ అకౌంట్సు ఆఫీసరు, కె. రామచంద్రారెడ్డి (కార్పొరేషన్ జనరల్ మేనేజరు) సభ్యులు.

మామూలుగా మూడు సంవత్సరాల కొక సారి యీ బోర్డు పునర్నిర్మాణ జరుగుతుంది.

ఇంతవరకు బోర్డు కార్యదర్శిగా వ్యవహరిస్తున్న జనరల్ మేనేజరు ఇప్పుడు బోర్డు సభ్యుడు అయినారు.

లేఖలు

ఏడుకొండలవానికి కూడా కనగపప్పు కొంతి

అయ్యా!

తిరుమల తిరుపతి దేవస్థానం సన్నిధిలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి కల్యాణము జరిపించుటకు రు. 500లు చెల్లించి ప్రసాదములకు ఉచితంగా డి టెక్కుకు గోటేగారి పర్మిషన్ యిచ్చుటలేదు. బ్లాకు మార్కెటులో

"గోపాలుడు - భూపాలుడు" లో జయలలిత

* చలన చిత్ర వార్తలు *

జయంతి పిక్చర్స్

ఆయంతి పిక్చర్స్‌వారు జానపదచిత్రాన్ని యిటీల ప్రారంభించారు. యస్. టి. రామారావు, బి. సరోజాదేవి, రాజశ్రీ, పద్మనాభం, బాలసరస్వతి ముఖ్యభూమికలు పోషిస్తున్న యీ చిత్రానికి పింగళి నాగేంద్రరావు రచన చేశారు. సంగీతం: పెద్దాల, కెమెరా: రవి కాంత్, నిర్మాత, దర్శకుడు: కె. వి. రెడ్డి బి. యస్. ఎ. (ఆర్ట్స్)

చదరంగం

యస్. వి. ఆర్. ఫిల్మ్స్ వారిపై ఫికావికి "చదరంగం" అనినామకరణం చేశారు. యస్. వి. రంగారావు, గుమ్మడి, అంజలీదేవి, జగ్గయ్య, హరనాథ్, రామకృష్ణ, రమణారెడ్డి, రాజబాబు, సూర్యకాంతం, రమాప్రభ ముఖ్య భూమికలు ధరిస్తున్నారు. రచన: డి. వి. నరసరాజు, గీతాలు: దాశరథి, సంగీతం: టి. వి. రాజు, కెమెరా: జమాల్‌ఘోష్, కళ: ఎ. కె. శేఖర్, నిర్మాత: బడేటి సత్యనారాయణ, దర్శకుడు: యస్. వి. రంగారావు బి. యస్. సి.

నిర్దోషి

గౌతమీ పిక్చర్స్‌వారు నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి "నిర్దోషి" అనిపేరు పెట్టినట్లు తెలుస్తున్నది. యస్. టి. రామారావు, సావిత్రి, అంజలీదేవి, పద్మనాభం, గీతాంజలి, జగపతిబాబు, రాజశేఖరరావు, సత్యనారాయణ కె. అగ్గిరాజు ప్రధాన పాత్రధారులు. రచన: డి. వి. నరసరాజు, సంగీతం: ఘంటసాల, కెమెరా: జాగీర్దార్, కళ: తోట, దర్శకత్వం: దాదామిరాసి, నిర్మాత: యస్. రామప్రసాద్.

భయంకర పిశాచి

రామా ఆర్ట్ ప్రొడక్షన్స్ అనికొత్త సంస్థ "భయంకర పిశాచి" చిత్రాన్ని నిర్మించే యత్నాల్లో ఉన్నది. కాంచన, శోభన్‌బాబు, భువనచంద్ర ముఖ్యపాత్రధారులు. కథ: కొమ్మూరి సాంబశివరావు, మాటలు, పాటలు: ఆరుద్ర, సంగీతం: సుబ్బరాజు, కెమెరా: రవి, యస్. యస్. లాల్, కళ: రాజేంద్రకుమార్ నిర్మాతలు: పి. నరసింహరావు, ఇనుకుర్తి గోపాలరావు, అసోసియేట్ ప్రొడ్యూసర్: కె. వి. సుబ్బారావు, దర్శకుడు: సుబ్బదేవ్, ప్రిబుల్ 19 నుంచి తన చిత్రం తెలుగు టీనేజ్ స్టూడియోలో ఆరంభిస్తారు.

వసంత సేన

విక్రమ్ ప్రొడక్షన్స్‌వారి "వసంతసేన" వర్ణచిత్రం యింతవరకు పదమూడురీళ్ళు తయారయింది. నాగేశ్వరరావు, పద్మిని, యస్. వి. రంగారావు, అంజలీదేవి, కృష్ణకుమారి, రేలంగి, బాలకృష్ణ, సత్యనారాయణ, జేబీ ప్రశాంతి, గిరిజ, ముఖ్య పాత్రలు, సంగీతం రాజేశ్వరరావు, నిర్మాత, దర్శకుడు: బి. యస్. రంగా.

భువనసుందరి కథ

శ్రీదేవీ ప్రొడక్షన్స్‌వారి "భువన సుందరి కథ" యింత వరకు ఏడురీళ్ళు చిత్రం తయారయింది. యస్. టి. రామారావు, కృష్ణకుమారి, ముక్కామల, ఉదయకుమార్ జయశ్రీ మున్నగువారు నటిస్తున్న యీ చిత్రానికి పి. పుల్లయ్య దర్శకత్వం వహిస్తున్నారు. నిర్మాత: తోట సుబ్బారావు, శీఘ్రగతిన నిర్మింప బడుతున్న యీ సమున్నత జానపద చిత్రాన్ని ఉగాదికి విడుదల చేయాలని నిర్మాత సంకల్పం.

తెలుగులో రెండు తమిళ చిత్రాల డబ్బింగ్

తమిళ తెరపై విజయగీతమైన 'సాధు మిరందాల్' చిత్రాన్ని నవజ్యోతి ఫిల్మ్స్‌వారు తెలుగులోకి డబ్ చేస్తున్నారు. దర్శకుడు ఎం. మల్లికార్జునరావు. ప్రధాన పాత్ర ధరిస్తున్న గుమ్మడికి సహనటులు చలం, గీతాంజలి. ఈ చిత్రానికి భవిడిపాటి రాధాకృష్ణ మాటలు వ్రాశారు. దాశ. ఫిపాటలు వ్రాయగా టి. చలపతిరావు సంగీతం సమకూర్చుతున్నారు.

తమిళంలో విజయగీతమైన మరో చిత్రం 'పి' నికూడా టైగర్ ప్రొడక్షన్స్ వారు 'మమ్మే' పేరుతో తెలుగులోకి డబ్ చేస్తున్నారు. జైశంకర్, జయలలితల నాయకీ నాయకులుగా ఉన్న ఈ చిత్రానికి తెలుగులో అనోపేట్ పాటలు, మాటలు వ్రాశారు. దర్శకుడు: టి.ఆర్. రామన్న, సంగీతం: పామర్తి.

ప్రయివేటు మాస్టారు

డి. బి. ఎన్. ఫిల్మ్స్‌వారి "ప్రయివేటు మాస్టారు" చిత్రం యింతవరకు ఏడురీళ్ళు తయారయింది. మూడు పాటలు చిత్రీకరణ జరిపారు. కాంచన, రామ్మోహన్, కృష్ణ, సుకన్య, గుమ్మడి, రేలంగి, శోభన్‌బాబు (అతిథి), అల్లు రామలింగయ్య, కొత్తపాట కనకదుర్గ, పుష్పకుమారి, బాలసరస్వతి నటిస్తున్న యీ చిత్రానికి రచన: ముళ్ళపూడి వెంకటరమణ, పాటలు: ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, ఆరుద్ర, సంగీతం: కె. వి. మహాదేవన్, కళ: తోట, కెమెరా: [illegible], నిర్మాత: బి. గోపాలరావు, దర్శకుడు: కె. విశ్వనాథ్, వి. యస్. నిర్మాతలు: డి. వి. నారాయణ, టి. వి. యస్. శాస్త్రి.

చిట్టిరాజు-పొట్టి దెయ్యం

జైభారత్ ఫిల్మ్స్‌వారు నిర్మించనున్న హాస్య రస జానపద చిత్రానికి "చిట్టిరాజు-పొట్టి దెయ్యం" అని నామకరణం చేశారు. రాజశ్రీ, కాంతారావు, సంధ్యారాణి, పద్మనాభం, రేలంగి ముఖ్యభూమికలు పోషించే యీ చిత్రానికి కథ, మాటలు, పాటలు, దర్శకత్వం: జి. కృష్ణమూర్తి, బి.ఏ. నిర్వహిస్తున్నారు. సంగీతం: రాజన్, నాగేంద్ర, నిర్మాతలు: జి. యస్. సుస్వ, అంక ప్యిం. ఎచ్చేనెల నుంచి హైదరాబాద్‌లోని సరదన్ స్టూడియోలో కెమ్యులర్ షూటింగు జరుపుకొంటుంది.

"పార్వతీ పరమేశ్వరులు"

శ్రీ రామా పిక్చర్స్‌వారు నిర్మిస్తున్న "పార్వతీ పరమేశ్వరులు" చిత్రం లోని మూడు పాటల రికార్డింగు జరిగింది. అయిదున్నర నిముషాల నిడివిగల ఈ పాటను శ్రీ శ్రీ వ్రాయగా, సంగీత దర్శకుడు, యల్. పల్లేశ్వరరావు స్వర కల్పనతో, కుమారి, బెంగుళూరు లత పాడింది. వైకుంఠ ఏకాదశి నాడు రేపటి స్టూడియోలో రికార్డు చేయబడినది.

యడవల్లి రమ నృత్య ప్రదర్శన

రాజమండ్రిలోని గౌతమీ లలితకళాసంఘం వార్షికోత్సవాల సందర్భంలో జరిగిన సంగీతోత్సవాలలో డిసెంబరు 26 న ప్రఖ్యాత కూచిపూడి నర్తకి కుమారి యడవల్లి రమ కూచిపూడి నృత్యం చేసి పలువురి ప్రశంసలను అందుకున్నది. 'బాలగోపాల' తరంగంలో శ్రీకృష్ణుని పుట్టుకదగ్గరినుంచి గోపికావస్త్రాపహరణం కుకృష్ణలీలలనుకథను అభినయించి రమసోదరి కుమారి సత్యకుమారి గానం రమ నృత్యానికి నిండుదనం యిచ్చింది.

ఫిలిం జర్నలిస్టుల సంఘ రజతోత్సవం

ఆంధ్ర ఫిలిం జర్నలిస్టుల సంఘం రజతోత్సవం భారత్ సర్వేలో మద్రాసులో జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఫిలిం జర్నలిజం చరిత్ర వివరించే సంచిక ప్రచురింపబడుతుంది. పరిశ్రమ వివిధశాఖలలో కృషిచేసిన 100 మంది ప్రముఖులకు సన్మానం జరుగుతుంది.

మద్రాసులో తెలుగుచిత్రాలకు థియేటరు: బి. ఎన్. రెడ్డి సూచన

కొన్ని లక్షల మంది తెలుగువారు మద్రాసులో వుంటున్నప్పటికీ తాజాతెలుగు చిత్రాలను చూసే అవకాశం వారికి కలగడం లేదని నిర్మాత—దర్శకుడు శ్రీ బి.ఎన్. రెడ్డి ఇటీవల ఒకగోష్ఠిలో చెప్పారు.

"తెలుగు చిత్రాలకు విడిగా ఒక థియేటరు వుండడం మంచిది. 1946—47 ప్రాంతంలోనే అట్టి అభిప్రాయంవారికు కలిగింది. కాని అప్పట్లో వాహిని సంస్థ ఎదుర్కొన్న ఇబ్బందుల దృష్ట్యా నాఆశయం ఫలించలేదు. ఇప్పుడయినా అట్టి థియేటరు నిర్మాణానికి కృషిజరగడం సమంజసం. జార్జిటౌన్ పరిసర ప్రాంతాలు ఇందుకు వీలుగా ఉంటాయి.

"ఏదయినా క్లబ్, విద్యా సంస్థ ఆవరణలో ఇట్టి హాలు నిర్మాణం జరిగినా కూడా మంచిదే. దానిపై రాబడిని ఆనంతర అభివృద్ధి కార్యక్రమాలకు, నిర్వహణకు వినియోగించవచ్చు. ఉత్తమశ్రేణి తాజాతెలుగు చిత్రాలను అందులో చూపవచ్చు."

"ప్రస్తుతం నగరంలో తెలుగు చిత్రాలు విడుదల కాకపోడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. రెండువారాలు నడచినా బోలెడు పన్నులు, ఛార్జీలు నిర్మాత భరించాలి. ఇక అన్నీ దానిలో నిర్మాతకు మిగిలేదేమిటి! కనుక విడిగా వుంటే అన్నివిధాల ప్రయోజనకరం" అని వివరించారు.

"నిర్దోషిలో" సావిత్రి

* చిత్ర సమీక్షలు *

అఫ్సానా

త్యాగశీలం మెచ్చదగింది. అందునా నిస్స్వార్థమైన త్యాగశీలత మరింత పొడ్డది. సత్కార్య సాధనకు ప్రాణత్యాగం చేసే వ్యక్తులు మనూరిలో అరుదుగా కనిపిస్తారు. ఇటువంటి త్యాగధని ప్రధాన పాత్రగా ఉండి చివరి వరకు మంచి సస్పెన్స్ గల కథతో నడిచే చిత్రం 'అఫ్సానా'.

చిత్ర కథ: భార్య చెడు ప్రవర్తనకు, చెలితలలు వేస్తున్న ఆధునిక నాగరికతకు విసిగి, విరక్తి చెందిన శేఖర్ (ప్రదీప్‌కుమార్) సుదూరాన గల ఒక కారడవిలో, నివాసాన్ని ఏర్పాటు చేసుకుంటాడు. చెడు ఎక్కడ కనుడినా దాన్ని క్షాళనం చేసే వరకు పట్టు విడని ఒక క్రియాశీలి, గోపాల్ (అశోక్ కుమార్) కైదీగా ఉంటూ పోలీసుల నిర్బంధం నుంచి తప్పించుకుని ఇదే అడవిలో తలదాచుకుంటాడు. పసిత తల్లి, తనకు ఇష్టం లేని పెళ్ళి చేయడానికి నిశ్చయించగా అందుకు వ్యతిరేకించిన రేణు (సచ్చిన) కారులో పరారయి ఈ అడవికే వచ్చి చేరుకుంటుంది.

విభిన్న దోణులు గల ఈ ముగ్గురి మధ్య నిడలేని అనుబంధం ఏర్పడేందుకు ఆ కారడవ్వే కారణమైంది— కేంద్ర స్థానమైంది కూడా.

స్త్రీ జాతి పట్ల నీచభావం గల శేఖర్, ఉత్తమ గృహిణిగా జీవిత చేయడానికి మరో ఉత్తమ పురుషుని నీడ కోసం అన్వేషిస్తున్న రేణుల హృదయాలు విచిత్రమైన సన్నివేశాల ద్వారా ఏక మవుతాయి.

వీరభద్రరి కలయిక కోసం గోపాల్ నడిపించే కథ ప్రేక్షకులను పరిపాత గిలిగింతలు పెడుతుంది.

శేఖర్, రేణుల వివాహమైన రోజు రాత్రి కారు ప్రమాదంలో మరణించినదని భావిస్తున్న శేఖర్ మొదటి భార్య 'కామిని' (హెలెన్) హఠాత్తుగా వచ్చి, శేఖర్ ముందు ప్రత్యక్ష మవుతుంది. ఆమె చెడు ప్రవర్తన మారలేదు. డబ్బు కోసం శేఖర్‌ను 'బ్లాక్ మెయిల్' చేయడం ప్రారంభిస్తుంది. గుట్టు బయటపడుతుందేమోనన్న భయంతో శేఖర్ అందుకు తల ఒగ్గుతాడు. అయితే లెమెంగదాహం తీరదు. శేఖర్‌కు ఉన్న యావదాస్తిని కాజేయాలని, అట్టిని కూడా పాడుచేయాలని తన ప్రియునితో కుట్ర పన్నుతుంది. కుట్ర ఫలమై అఖాతంలో పడి తాగేసుకు తిన్నుంది. ఈ హత్యానేరం శేఖర్‌పై పడి జైలు పాలవుతాడు.

శేఖర్ రేణుల దాంపత్యాన్ని తిరిగి నిలబెట్టడానికి గోపాల్ కార్యరంగంలోకి దూకుతాడు. హంతకుడిని వెంటాడి అతన్ని పట్టి మూర్ఖత్వానికి పరాకాష్ఠ పరుగులో పిస్టల్ రాల్పులకు బలిచేస్తాడు. ఏలాక పన్నిన వలలో హంతకుని పోలీసులు బంధించి, చెడు పోరయుడిని గోపాల్ తుది శ్వాస విడిచాడు.

గోపాల్‌గా అశోక్‌కుమార్ నటన అద్భుతంగా ఉన్నదని చెప్పడం కొత్త విషయమేమీ కాదు. తనదైన పద్ధతిలో సహజత్వానికి ప్రాధాన్యత నిచ్చి ప్రేక్షకులను అనుక్షణం మన్నించేలా కూడా ఈ నాటి చిత్రాలకు కొత్తదారు. ఆధ్యాత్మికతలో కూడా ఇటువంటి సన్నివేశాలు పుట్టుకలంగానే వున్నాయి. చిత్రగుప్త సంగీతం పేరుకు తగినదిగా ఉంది.

—సి. ఎస్. బి

"ది ప్రైయన్"

1944 ఆగస్టులో యింకు మింకుగా వాడీలు తిరుగు ముఖం పడు తున్న దశలో జరిగిందనుకున్న ఒక సంఘటన ఆధారంగా తీస్తున్న "ది ప్రైయన్" యింగ్లీషు చిత్రాన్ని యునైటెడ్ ఆర్టిస్ట్స్ విడుదల చేశారు.

హిట్లర్ మరణిస్తూ, అమలాన్వయ పరికరాలు, సర్వ ప్రభుత్వ బలాలు కొన్ని కోట్ల మార్కుల ఖరీదుగల ఒక నూడ్సు రైలులో సిరికు జారుకుని పలాయనాన్ని జర్మన్‌కుర్రలో చేస్తాడు. ఆ రైలు యిలు మిత్ర రాజ్యాల దాడులకు గురి కావాడదు. అలా జర్మనీకి దక్కనూడదు. ప్రాణంలోనే పుడిమేయాలి. ఈ ప్రయత్నాన్ని జర్మన్ రైల్వేస్ జర్మనీలోనూ ఎక్కడ ఆపకుండా ఒక ప్రణాళిక కొనసాగించడానికి అప్పగించబడుతుంది. రైలు ప్రేత్నేయరాలు, పోర్వాలు, జర్మనీలో అధికారులు—పెట్టి రైలు నడిపించే ప్రయత్నం చేయడం, దాన్ని ప్రాణ శ్వేతమార్గాన్ని పోరులు, యుద్ధ ఉద్యోగులు పాయలేయడం ఆఖరులో కథనుపరిచి యీ చిత్రంలో చిత్రీకరించారు. పాలస్టీన్ జర్నలిస్టులు సంబంధం నటి కథనాయకులు కొందరు, అత్యాధునికమైన రైలుబళ్లదాలా అద్భుతంగా నటించిన యీ చిత్రం విజయవాడ నగరంలో విడుదలైంది. ఉత్తమ ఇంగ్లీషుచిత్రాల వాడరించే ప్రేక్షకులు వదులుకోతగిన చిత్రమిది.

—కృష్ణసింధ్.

బొంబాయిలో మరాఠీ చలన చిత్రోత్సవం

అంతర్జాతీయ చలనచిత్రోత్సవం బొంబాయిలో ఆగస్టులో జరిగే ప్రతిసారి 4 నుంచి 17 వ తేదీలకు నిర్వహించబడుతోంది. ఈ సంవత్సరం 15 కొత్త చిత్రాలు, నలుగురు నిపుణులు ప్రదర్శిస్తారు. కొత్త చిత్రాలు 4 నుంచి 10 వ తేదీలకు, పాత చిత్రాలు 11 నుంచి 17 వరకు ప్రదర్శిస్తారు. 2812 మంది ప్రేక్షకులు కూర్చోగల థియేటర్ ఈ జనవరి ఫిల్మ్‌లో ప్రదర్శనకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇతరాన్ని ప్రదర్శనకు నిర్వహిస్తున్న మరాఠా రాష్ట్రంలో 12 కొత్త చిత్రాలు తీశారు. పాత్రాంతర్గత 18 బహుమతులు ఇవ్వడానికి ఏర్పాటు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తుంది.

'సుగంధమాల'

శ్రీపతి మూవీస్ వారి తొలి చిత్రం సుగంధమాల ఆగస్టు 29వ తేదీన ఆంధ్ర మద్రాసులో విడుదలకు సిద్ధమవుతోంది. ఇంత వరకు యీ చిత్రానికి సంబంధించిన పాటలు రికార్డు చేయబడినవి. రెండు రీళ్ళు మిగిలి తయారైనది. బంగారు మరాఠా చిత్రాలలో కుర్రాళ్ళు, కె. రఘు దాయయ్య, నాగేశ్వర్ రజత్, సత్యనారాయణ, టిపి, రామకృష్ణ, నీనాచ్. అప్పారావుగారు, పల్లా రామమూర్తి, జి. వరలక్ష్మి, ఆంజనీ, ప్రద్యుమ్నలక్ష్మి (లక్ష్మి) పుష్పలత, సూర్యకళ, లక్ష్మి, శ్రీ అత మొదలగు నటీ నటులు పాల్గొంటున్నారు. యీ చిత్రానికి కథ, దర్శకత్వం, దయానంద, సంగీతం, సమయలేటి రాధాకృష్ణ, కెమెరా చంద్రశేఖరం, ధ్వనిని కె. ఎస్. రెడ్డి, ఆర్ట్ శ్రీనివాసరావు, కూర్పు మోహనాలయణ సుగంధమాల చిత్రాన్ని తెలుగు సంవత్సరాది నాటికి విడుదల చేయాలనే కృషి జరుగుతున్నారు.

"నా"వాలుడు భు"వాలుడు" లో రాజశ్రీ

సైగల్ అమరగానం

ఆనాటి మ్యూజియోటర్సు వారి చిత్రాలకు రోజులు అచిత్రాలలో పనిచేసిన నటీనటులు సాంకేతిక నిపుణులు, దర్శకులు, సంగీత దర్శకులూ ఉన్నత ప్రమాణాలను నెలకొల్పినవారు. వారిలో శ్రీయుతులు, రాయ్ చంద్ బోరాల్, పంకజ్ మల్లిక్‌లు సినిమా సంగీతంలో ఉత్తమ సంప్రదాయాలను నూతన సంగీత దర్శకులు. అప్పటివారి సంగీత రచనలలో పాడిన పాటలలో సినిమా గాయకులలో ఉన్నత స్థాన మలంకరించిన మహా గాయకుడు సైగల్!

ఆ నాటి ప్రేక్షకునికి సైగల్ మరపురాదు. పే బేక్ పద్ధతి అనులలో లేదనాలు కావడ చేత, సైగల్ నటించిన చిత్రమంటే, అతడే పాడతాడని ప్రేక్షకునికి తెలుసు. అతని పాటతో అతని మెప్పిస్తాడని తెలుసు. ఇంటర్వెల్‌తో వచ్చిన ప్రేక్షకుని ఎన్నడూ నిరాశతో పనిచేసేవాడుకాదు సైగల్. అతని గొంతులో ఎంత మాధుర్యం! ఎంత హృదయవదం! అతని గొంతు విప్పితే, శ్రోత తన బాధా ప్రపంచాన్ని మరచి, అతని పాటలో లీనమవ్వవలసిందే! అతని సంగీతంలోని శక్తి అటువంటిది. ఏ పాటనైనా సునాయాసంగా పాడడం అతని సొత్తు. శాస్త్రీయ రీతులలో నడిచిన లలిత సంగీతమే అతడు గానం చేయటం చేత, అతని పాటలు నిత్యనూతనమైనవి, సంతతానంద దాయకమైనవి అయినవారుం. అందుకే, అటు పండితులూ, ఇటు పామరులూ అతన్ని మెచ్చుకున్నారు. 'బాబుల్ మోరా', 'సోజా రాజకుమారీ', 'దుఃఖకే ప్రీతమే' వంటి గీతాలు విన్నవారు అతనిగాన శక్తికి జోహారుర్పించారు సంగీత రసికులు.

కుందన్‌లాల్ సైగల్ పంజాబులో అలంఘర్‌లో పుట్టి, పెరిగాడు. చిన్నతనం నుంచీ, అతనికి సంగీతమంటే మక్కువ ఎక్కువ. అయినా, పాట్ట పోసుకునేందుకు, అతనికి పట్టుదల ఉద్యోగాలు చేయడం తప్పలేదు. ఒక బట్టల వర్తకుని దగ్గర ఉద్యోగిగా, కైఫ్ రైటరీ కంపెనీ సేల్స్‌మన్‌గా కొంత కాలం జీవితం గడిపాడు. ఇలా ఉండగా, ఒకసారి కలకత్తా వచ్చినపుడు, అతని పాటను న్యూ థియేటర్సు అధినేత శ్రీ నర్కార్ వినడం జరిగింది. అంతటితో అతని జీవితమే మారిపోయింది. అప్పటి నుండి, అతనొక నటుడుగా, గాయకుడుగా స్థిరపడి పోయాడు. ఆ సమయంలోనే 'జిందాలాష్' మొదలు 'పీకీబహార్' వరకూ అనేక చిత్రాలలో నటించాడు. ఒక ఉత్తమ నటుడుగా, మధుర గాయకుడుగా అఖండ ఖ్యాతి సార్జించాడు. అతని పేరు తియ్యనిగానానికి మారు పేరుగా నిలిచి పోయింది.

1942 ప్రాంతంలో న్యూ థియేటర్సు నుండి చాలా మంది బయటకు వెళి పోవడ తటస్థించింది. వారిలో సైగల్ ఒకడు. అతని కీర్తి నాన్జి పెట్టిన ఆ సంస్థను విడిచి, అతడు బొంబాయి వెళ వలసి వచ్చింది. అక్కడ తిరిగి సినిమా జీవితం ప్రారంభించి కొన్ని చిత్రాలలో నటించాడు. అయితేనేమి? అతని పాటకు తగిన పేరు నిలబెట్టు కలిగిన 'తాన్‌సేన్' చిత్రం మొక్కటే. ఆతన్నిచిత్రాలలో నటించినా, ప్రఖ్యాత దర్శకుడుబాగా తీసిన 'దేవదాసు' చిత్రంలోని దేవదాసు పాత్రలో ఆ నాటి ప్రేక్షకుని స్మృతిపథంలో అతడు నిలిచి పోయాడు. విషాదపూరితమైన ఆ పాత్రను అతడు పోషించిన తీరు, 'దుఃఖకే' అనే ఒక్క పాటతో దేవదాసు జీవితమంతా ప్రతిఫలించేలా పాడేరీతి, అనుపమానమైనవి. ఆ తరువాత, అతని జీవితంలోనే దేవదాసు ప్రవేశించినట్లనిపిస్తుంది. సుధా మధుర గీతాలు ప్రసరించిన అతని గళము, దురదృష్ట వశాత్తు, మధువును సేవించుటకు అలవాటుపడింది. అతని ఆరోగ్య క్షీణత సాగింది. అయినా, 1947వ సంవత్సరం, జనవరి 18వ తేదీని అతడు కన్నుమూసేవరకూ, అతడు నటించి, పాడుతూనే ఉన్నాడు. ఇరవై ఏళ్ళు, అతని గొంతు మూగవోయినా, మన స్మృతి పథంలో అతడు నిలిచే ఉన్నాడు.

తనికెళ సీతారామమూర్తి

"రంగుల రాట్నం"లో విజయనిర్మల

పదిన్నీ క్కూడా కాంగ్రెస్ వికెట్!

[illegible] కాంగ్రెస్ అభ్యర్థులు [illegible] ఆధిక్యతతో [illegible] కాంగ్రెస్, స్వతంత్రా పక్షాలు అడిగినట్లు తంకత్తారో కొన్ని కాంగ్రెస్ వర్గాలు పిల్లిడి చేశాయి.

కుమ్మార్‌లో జరిగిన ఒక సభలో కాంగ్రెస్ అభ్యర్థుడు కాంగ్రెసుకు పగడుతూ శ్రీపతి పదవ్వడ ప్రసంగించాడు. కాంగ్రెసువిద్యాలు సేవలందించా నేను చేయడానికి సిద్ధమేనని ఆయన ఆ సందర్భంలో ప్రకటించాడు.

బగ్గయ్య (కాంగ్రెస్), ఎస్. టి. రాయుడు (డి. యస్. కె.) లేకలేం విగత పిల్లలలో పోటీ నిస్తున్నారన్నసంగతి తెలిసిందే కదా!

ప్రముఖ హిందీచిత్ర నిర్మాత, దర్శకుడు ఎస్. ఎస్. అస్రానీ నిర్మిస్తున్న "ఇంక్ కే లాగ్" (సైన్ ఫికర్) హిందీచిత్రంలోని పరాక్ సన్నివేశంలో ఫ్రయింగ్ సాసర్స్‌తో యుద్ధం జరిగేప్పుడు బాంబులవాడలకి తెలిసిన 'బాల్', 'వాంపైర్' విమానాలు పాల్గొంటున్నాయి.

సూతన సంవత్సర కానుకగా రెండు వర్ణచిత్రాలు

నూతన సంవత్సరంలో రెండు వర్ణచిత్రాలు అందరి ఒకటుగ లేక లాభదాయకంగా ప్రదర్శితమవుతాయి అనిగాను.

హిందీ ఎస్. ఎస్. (ప్రసాద్) "ప్యార్‌కా ప్యార్" అనే చిత్రం ఒకటి. దర్శేంద్ర, సైజయంతిమాల ప్రధానభూమికలు నిర్వహిస్తున్నారు.

సంగీత, హాస్య, శృంగారభరితమైన ఈ చిత్రంలో దర్శేంద్ర పి. బి. ఆఫీసరుగా నటిస్తున్నాడు. సంగీతం శంకర్, జైకిషన్.

ఇక రెండవచిత్రం ప్రఖ్యాత నిర్మాత-దర్శకుడు కేదార్‌కపూర్ నిర్మిస్తున్న మూడవ చిత్రం. ఇది సాంఘిక సందేశమానికి సంబంధించిన ఇతివృత్తం కలది. శశికపూర్, అజిత్, సంజన్, రాజేంద్రనాథ్‌లు ముఖ్యపాత్రలు నిర్వహిస్తారు. ఈ చిత్రానికి కూడా సంగీతాన్ని సమకూర్చుతోంది శంకర్, జైకిషన్‌లే.

చిత్తశుద్ధి లేని ప్రతిపక్షాల పొత్తు దేశానికి అనర్థం

గుంటూరు ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) గుంటూరు, జనవరి 19:

నిర్దుష్టమైన విధానాలు, సక్రమమైన కార్యక్రమం లేకుండా కాంగ్రెస్‌ను ఓడించాలనేధ్యేయం పెట్టుకొన్న ప్రతిపక్షాలు దేశానికి మేలు చేయలేవని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్నరాత్రి ఇక్కడ పాతి గుంటూరులో జరిగిన బహిరంగ సభలో హెచ్చరించారు.

పంచిపెడ్డలుఆలోచించి, ఉద్రేకాలకు, ఆవేశాలకు లోనుకాకుండా జాగ్రత్తగా వోటును వినియోగం చేయవలసిందిగా ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సభకు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావుధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న ఉదయం సర్వరావుపేట శాసనసభ నియోజక వర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేసి, చిలకలూరిపేట ప్రాంతంలో పర్యటించి, రాత్రి 1 గంటకు గుంటూరు చేరారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రసంగంలో ఇలా అన్నారు : "కాంగ్రెస్‌పార్టీ దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిన మహాసంస్థ. వోటుహక్కు ప్రసాదించడంద్వారా సర్వజనులకు అధికారం చేతులలో పెట్టిన సంస్థ. మహాత్మరమైన ఆశయాలతో, దేశపురోగతిని సాధిస్తున్నది."

గుంటూరు—2 శాసనసభ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చేబ్రోలు హనుమయ్య సామర్థ్యాన్ని గురించి ప్రస్తావించి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు : "శ్రీ హనుమయ్య ఎంతో శ్రమించి పట్టణాభివృద్ధికి మంచినీటి పథకం ప్రవేశపెట్టి పట్టణాన్ని పరిపుష్టం చేశారు. మీ విశ్వాసానికి పాత్రుడై, సేవచేస్తున్నారు. శ్రీ హనుమయ్యను గెలిపించి పట్టణ పురోభివృద్ధి కార్యక్రమాలకు దోహదం చేయవలసిందిగా కోరుతున్నాను."

ప్రతిపక్షాల ఎన్నికల పొత్తులను గురించి ప్రస్తావించి, శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు : "నేడు దేశంలో చిల్లరమల్లర పార్టీలు అనేకం పోటీ చేస్తున్నాయి. దేశభక్తిలేని పార్టీలు కొన్ని వున్నాయి. వారికి పరాయి దేశాలపై మమకారం. అనేకపార్టీలవారు పోటీ చేస్తున్నారు. భాగ్యవశాత్తు కోపంవస్తే ఒక పార్టీ వెలుస్తోంది. ఈ పార్టీలన్నీ కాంగ్రెస్‌ను వోడించాలనిలక్ష్యం పెట్టుకున్నాయి. వోడించి ఏమిచేస్తారు. ప్రభుత్వాన్ని నెలకొల్పే స్వాతంత్ర్యత వీరికిలేదు. నిర్దుష్టమైన విధానం, కార్యక్రమాలు లేవు. సిద్ధాంతాలలో విభేదాలువున్న ఈ పార్టీలు ఏకమై ప్రభుత్వాన్ని స్థాపించజాలవు. ప్రజాక్షేమంకోసం కాంగ్రెస్‌పార్టీ పనిచేస్తున్నది. వినోదంకోసంకాదు. ప్రతిపక్షాలలో ఏ ఒక్కపార్టీ కూడా లక్ష్యాలకు పోటీచేయడంలేదు. వీరికి విభిన్నాభిప్రాయాలు వున్నాయి. ఎడముఖం, పెడముఖంగా వుండే వీరు ఎన్నికలలో ఒకరిని (కాంగ్రెస్‌ను) వోడించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతకంటే వీరికి కార్యక్రమంలేదు. ఒకపార్టీని వోడించడమే లక్ష్యంగాపెట్టుకొన్న ఈ ప్రతిపక్షాలు దేశాన్ని ఏమి బాగుచేస్తాయి. కమ్యూనిస్టులలో చీలికలు వున్నాయి. చైనాలో జరుగుతున్న కుర్మకాండ మీకు తెలుసు. ఇతర పార్టీలను నేను నిందించదలచలేదు. అనేక భావాలు, సిద్ధాంతాలున్నంత వీరంతా కలసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామంటే సాధ్యమా ?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు : "బలహీనవర్గాలకు ఆర్థికపరిపుష్టి కాంగ్రెస్ కృషిచేస్తోంది. దేశానికి బృహత్తర సమస్యలు వున్నాయి. శక్తివంతమైన కార్యక్రమంగల ప్రభుత్వం వుండాలి. భిన్నాభిప్రాయాలైన పార్టీలు గెలిపించడంవల్ల ప్రయోజనంలేదు. ప్రతిపక్షాలకు వోటు చేయవద్దని నేను అనను. వారికి కార్యక్రమం వుండాలి. వోటు అనే బ్రహ్మాస్త్రం మీవద్ద వుంది. దానిని జాగ్రత్తగా వాడాలి. ఇది మంచిదాన్ని. దేశాభ్యుదయానికి తోడ్పడే కాంగ్రెస్‌పార్టీకి వోటు నివ్వాలి. గణనీయమైన అభివృద్ధి సాధించాము. ఇంకా సాధించవలసివుంది. అన్ని యిబ్బందులు అధిగమించి విపులాభివృద్ధి సాధించడానికి విశేషకృషి చేయాలి."

"కాంగ్రెస్ వృక్షాన్ని మీరు నాటారు. నీరుపోశారు. పెద్దదిచేశారు. కాయలు కాస్తున్నది. ఫలితం కొందరికి అందడంలేదు. ఈ కాయలు అందరికీ అందేటట్టు చేయడానికి కృషిచేస్తున్నాము. అందుకే ఈ వృక్షాన్ని కాపాడాలి. పుష్టిపుష్టాన్ని పెడుచేసుకుంటామా ? మధ్యలో లోపాలు, విభేదాలు వుండవచ్చు. చైనా చేసిన మంచిపనేవాళ్లు ఇక్కడ వుంటే చెప్పండి ? శత్రువంతమైన, నీతిహీనమైన రూపొందించుకోవాలి.

దేవేదిద్యాలలో కళాపిపాసమైన జీవాన్ని కళాంతులు నింపుకోవాలి. దేశగౌరవాన్ని, గౌరవాన్ని కాపాడుకోవాలంటే కేంద్రంలోను, రాష్ట్రంలోను సుస్థిర ప్రభుత్వాలు నెలకొలుపుకోవాలి. ప్రజాసంక్షేమం, సుందరమైన పుంజేనే పరికి జల " అని ముఖ్యుడు శ్రీ

ప్రభుత్వాన్ని ఏర్పరచగల పార్టీ కాంగ్రెస్ మాత్రమే

రఘురామయ్య వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 18: కేంద్రంలోను, రాష్ట్రాలలోను మన్నికైన ప్రభుత్వాలను నెలకొల్పగల శక్తివంతమైన పార్టీ కాంగ్రెసు ఒక్కటేనని కేంద్రపరిపాలన శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నిన్నరాత్రి ఇక్కడ ఒక సభలో మాట్లాడుతూ వక్కాణించారు. శ్రీ రఘురామయ్య గౌరవార్థం అరండల్‌పేటలో శ్రీ ఏకా రామారావు ఏర్పాటుచేసిన అల్పాహార విందు అనంతరం జరిగిన సభకు పట్టణ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీ రఘురామయ్య తమ ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ఏ పార్టీలోనైనా లోపాలు, విభేదాలు వుంటాయని ఆయన అన్నారు. ఇంత కాలంగా కాంగ్రెసు అధికారం జరుగుతోందంటే వోటర్లు ప్రదర్శిస్తున్న విజ్ఞత, దూరదృష్టి కారణమని శ్రీ రఘురామయ్య పేర్కొన్నారు.

సర్వశ్రీ భట్టాజా కృష్ణమూర్తి, పాతపర్తి రామమూర్తి, లక్కరాజు సూర్యనారాయణ శర్మ, దామరాజు పుండరీకాక్షుడు ప్రభృతులు మాట్లాడుతూ కాంగ్రెసుపార్టీ హయాంలో దేశం సాధించిన అభివృద్ధిని ప్రశంసించారు. కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న వినాశకర దోరణిని విమర్శించారు.

ఈ సభకు గుంటూరు—1 శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్. అంకయ్య, గుంటూరు—2 శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చేబ్రోలు హనుమయ్య,పురపాలకసంఘం అధ్యక్షులు సర్వశ్రీ అబ్బూరి వెంకటరత్నం, ఎం. ఎ. సలాం, కె. వెంకటేశ్వరరెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

చైనాలో పెక్కుసంస్థలు రెడ్ గార్డ్‌ల వశం

పెకింగ్, షాంఘై, తదితర నగరాలలో మావో వ్యతిరేకుల తీవ్ర ప్రతిఘటన

టోక్యో, జనవరి 19:

పెకింగ్, షాంఘై, నానికింగ్, కాంటన్ తదితర నగరాలలో మావో వ్యతిరేక శక్తులు నేడు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయనీ, ఈ శక్తులను మావో వర్గం వారు మరింత గట్టిగా అణచివేస్తున్నారని జపాన్ పత్రికల విలేఖరులు నేడిక్కడకు పంపిన వార్తలు తెలుపుతున్నాయి.

పెకింగ్ నగరంలో నేడు రెడ్‌గార్డ్‌లు, నయుకుకుని రెడ్‌గార్డ్‌లు పై చర్యలకు పోలీసు ప్రధాన కార్యాలయం, ఆసుపత్రులు పూనుకున్నట్లు కనిపిస్తున్నది. పీపుల్స్ డెయిలీ తదితర పత్రికలు కూడా ప్రస్తుతం రెడ్‌గార్డ్‌ల అజమాయిషీ క్రిందనే వున్నాయి.

సింకియాంగ్ రాష్ట్రంలోని ఉరుముచి ప్రాంతంలో మావో, లిషావ్‌పీ వర్గాల మధ్య కొట్లాటలు చెలరేగాయి. సమ్మెలు, నిరాహార దీక్షలు కూడా కొనసాగుతున్నవని, పరిస్థితిని అదుపులో పెట్టవలసిందిగా ప్రధాని—చౌ ఎన్—లై ఆ ప్రాంతంలో అధికారులకు ఆదేశాలు పంపారని జపాన్ పత్రిక 'అసిషిం బన్' పెకింగ్ విలేఖరి వర్తమానం పంపింది.

చైనా ఉప ప్రధాని చెన్ యెన్‌పై రెడ్‌గార్డ్‌లు నేడు దాడి ప్రారంభించారు. ఇతడు అర్థిక రంగంలో పెట్టుబడిదారి విధానాలు ప్రవేశ పెట్టాడని విమర్శించారు.

పత్రికల స్వాధీనానికి 'పీపుల్స్ డెయిలీ' పిలుపు

హాంగ్‌కాంగ్ జనవరి 19 - చైనాలోని అన్ని పత్రికలపైనా ఆధిపత్యం సంపాదించవలసిందిగా మావో అనుకూలవర్గం వారుకు లకు 'పీపుల్స్ డెయిలీ' పత్రిక పిలుపునిచ్చింది.

పత్రికలపై ఆధిపత్యం సంపాదించడం, శ్రామిక విప్లవకారుల ప్రధాన లక్ష్యాలలో ఒకటని ఈ పత్రిక పేర్కొన్నట్లు పెకింగ్ రేడియో నిన్న ప్రకటించింది.

ప్రజలలో పత్రికలు ఎక్కువ పలుకుబడి కలిగివుంటాయని, పత్రికలను బూర్జువా అభివృద్ధి విరోధకుల అదీనంలో వుంచి, రివిజనిజం, పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరణకు ప్రచార సాధనాలుగా వినియోగపడటానికి అవకాశ మివ్వరాదని ఈ పత్రిక హెచ్చరించింది.

షాంగైలో ఇప్పటికే రెండు దిన పత్రికలను విప్లవకారులు స్వాధీనపరుచుకోవడాన్ని పీపుల్స్ డెయిలీ అభినందించింది. పత్రికలు వశపరుచుకునే ఉద్యమాన్ని మావో పూర్తిగా బలపరుస్తున్నారని ఈ పత్రిక తెలిపింది.

నయుకుకుని రెడ్‌గార్డ్‌లు పై చర్యలకు పూనుకున్నట్లు కనిపిస్తున్నది. పీపుల్స్ డెయిలీ తదితర పత్రికలు కూడా ప్రస్తుతం రెడ్‌గార్డ్‌ల అజమాయిషీ క్రిందనే వున్నాయి.

సింకియాంగ్ రాష్ట్రంలోని ఉరుముచి ప్రాంతంలో మావో, లిషావ్‌పీ వర్గాల మధ్య కొట్లాటలు చెలరేగాయి. సమ్మెలు, నిరాహార దీక్షలు కూడా కొనసాగుతున్నవని, పరిస్థితిని అదుపులో పెట్టవలసిందిగా ప్రధాని—చౌ ఎన్—లై ఆ ప్రాంతంలో అధికారులకు ఆదేశాలు పంపారని జపాన్ పత్రిక 'అసిషిం బన్' పెకింగ్ విలేఖరి వర్తమానం పంపింది.

చైనా ఉప ప్రధాని చెన్ యెన్‌పై రెడ్‌గార్డ్‌లు నేడు దాడి ప్రారంభించారు. ఇతడు ఆర్థిక రంగంలో పెట్టుబడిదారి విధానాలు ప్రవేశ పెట్టాడని విమర్శించారు.

చూటే-మావో తగాదా

పెకింగ్‌లో పోస్టర్లు

పెకింగ్, జనవరి 18: మధ్యాసియా చైనాలో అతి ప్రఖ్యాతుడైన మార్షల్ చూటే పై మావోవర్గంవారు 10 రకాల ఆరోపణలు చేస్తూ పోస్టర్లు వేశారు.

మార్షల్ చూటేపై ఇటీవల కొంతకాలంగా అపప్రచారం సాగించబడుతూ వున్నప్పటికి ఆయనపేర కారణాలు చెప్పి మావో వర్గము నేరాలు ఆరోపించలేదు. ఇప్పుడు మార్షల్ చూటే 1927 నుంచి కూడా మావోకు వ్యతిరేకమైన అభిప్రాయాలను పెట్టుకొని పని చేస్తూవచ్చారని అంటున్నారు.

మావో, చూటేల మధ్య ఈ వివాదం మూలంగా చైనాలో కొనసాగుతూవున్న "సాంస్కృతిక విప్లవం" కొత్త దశలో పడిన దని, ఈ విప్లవానికి కొత్త ఆచూకి అందినట్లు చెప్పుకోవలసివుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

———:o:———

యు. పి. ఉద్యోగుల సమ్మె విరమణకు కొత్త ప్రతిపాదనలు

ముఖ్యమంత్రి అంగీకరించే సూచన

న్యూఢిల్లీ, జనవరి 18 : ఉత్తరప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు సాగిస్తున్న సమ్మెను నిలుపుదల చేయటానికి తాముమొన్న చేసిన కొత్త ప్రతిపాదనను, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ "దాదాపు" అంగీకరించారని, కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. మధుసూదన్ నిన్న ఇక్కడ చెప్పారు.

యు. పి. ఉద్యోగులు సమ్మె ప్రారంభించి నిన్నటికి 41 రోజులు గడిచాయి. శ్రీ మధుసూదన్ రాష్ట్ర ప్రభుత్వానికీ, ఉద్యోగులకూ మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నారు.

7200 మంది ఉద్యోగుల సస్పెన్షన్

సమ్మెలో పాల్గొన్నందుకుగాను యింతవరకూ 7200 మందిని సస్పెండు చేయటమో, ఉద్యోగాల నుంచి బర్తరఫ్ చేస్తూ నోటీసులు జారీచేయటమో జరిగిందని, అధికార ప్రతినిధి ఒకరు నిన్న లక్నోలో చెప్పారు.

నిన్న సుమారు 4,450 మంది ఉద్యోగుల అరెస్టయినారనీ ఆయన వెల్లడించారు.

'దేశాన్ని పాలించే అర్హత చిల్లర పార్టీలకు లేదు'

శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన: హిందూపురం నియోజక వరం ఎన్నికల పర్యటన

పెనుగొండ, జనవరి 19—"అడుగడుక్కీ సమస్యల నెదుర్కొంటూ దేశాభివృద్ధి ముఖ్య వనరమైన ఆహార సమస్య—రక్షణ సమస్యల నెదుర్కొని ప్రణాళికల ద్వారా, దేశ ప్రగతి సాధిస్తూ, అడుగడుక్కీ అనేక క్లిష్ట సమస్యలను తీర్చుతూ, కష్టనష్టములతో సాహసంతో ముందుకుపోయి ప్రజాభిమానాన్ని చూరగొనుచున్న కాంగ్రెస్ తప్ప ఇతర ఏ చిల్లర పార్టీలుగాని బ్రహ్మాండమైన ఈ దేశాన్ని పాలిస్తామంటే వారికే పరిపాలన అప్పగించండి. మేము దిగిపో దానికి సిద్ధంగావున్నాం" అని కేంద్ర వినోద, పౌర విమానాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల జరిగిన హిందూపురం పార్లమెంటు నియోజక వర్గంలోని హిందూపురం, కదిరి తాలూకాలలో తన ఎన్నికల పర్యటన సందర్భంగా ఉద్ఘాటించారు. శ్రీ సంజీవరెడ్డి సాయంత్రం మార్గంగా శనివారం పాయుగ్రతంకి మోటారుకొండకు విచ్చేసి, వేలాది ప్రజల ఎన్నికల సభలో ప్రసంగించారు.

వివిధ ప్రాంతాలలో రెడ్డిగారిని సన్మానించి పుష్పహారాలు కృతజ్ఞతలను గావించి స్వాగత వితిపత్రాలు సమర్పించారు. ఆయన వెంట శ్రీయుతులు చిదంబరరెడ్డి, జి. సి. నాగిరెడ్డి కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీ తిమ్మారెడ్డి, అనంతపురం జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ తరిమెల్ల రామచంద్రారెడ్డి, కె. రామచంద్రయ్య (పెనుగొండ సమితి అధ్యక్షులు) పర్యటనలో పాల్గొన్నారు.

శ్రీ రెడ్డిగారు పెనుగొండ సభలో ప్రజల నుద్దేశించి ఇలా అన్నారు :

"నన్ను మీ పార్లమెంటు నియోజకవర్గ ప్రజలు మరుగా—హృదయపూర్వకంగా ఆహ్వానించి గా అభ్యర్థిగా పంపారు. నేను 1942 లో రాజ్యసభ సభ్యుడుగా వుండిన నాటినుండి మీ సేవ చేస్తున్నాను. ఈ పదవులు నాకు గాదు. ఏ కాంగ్రెస్‌వాడికైనా శాశ్వతమని భావించలేదు. పదేళ్ల కొకమారు మీరు మీ వోటు ప్రధానతో ఎంతటి వారినైనా మార్చవచ్చు. గాని ఇని గ్రామం ఉద్యోగుల మిస్సిళ్లు పోయినట్లు గానూ ఈ పదవులుండవు. కాని ఇంత బ్రహ్మాండమైన దేశాన్ని ఏ చిల్లర పార్టీలకో లేక స్వేచ్ఛావర్తములైన స్వతంత్రులకో అప్పజెప్పాలంటారా! మరి, వారి ఎన్నికలలో ప్రజలను పెట్టి ఏ పరిపాలన చేజిక్కించుకోగలిగి నెట్టగున్నాం—ఏదీ, ఎవరు మనుదుకు రండి. నేడు జనసంఖ్య 50 కోట్లకు పెరిగింది. అందుకే వేదు ఉపాధి సమస్య ఉత్పన్నమైంది. దీని కోసం పి. వి. నరసింహారావుగారి కాలంలో ఆయన లక్ష్యరీతి అనేక స్టాటిస్టిక్సులు కట్టాం. అనేక లక్ష్యం ఎవరాలో సాగుతోనికి వచ్చినాయి. ఆహార సమస్య తీర్చేటందుకు 3 ప్రణాళికలో సూదాసాధనలు కాలేదు. ఎంతో ప్రయాస పడుతున్నాం. మరొక వంక ఉత్పత్తిని పెంచే విషయమై హెవీ ఇండస్ట్రీస్ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి కష్టాలు పడుతున్నాం. మరి, విదేశ వ్యవహారాలలో అనేక చిక్కులు వస్తున్నాయి. ఏదో ఒక ముఖంగా బాగా ఆలోచించి దేశ ప్రగతి సాధిద్దామంటే, చిల్లర పార్టీలు అనేక చిల్లర సమస్యలను లేవదీసి కాంగ్రెస్‌పాలనను అడ్డుకుంటున్నాయి. ఏమైనా ఇన్ని సంవత్సరాలు కాంగ్రెస్ పరిపాలనకే వోటివ్వండి చూద్దాం. తరువాత స్థిరమైనతుల పార్టీలు పరిపాలనకు అర్హత కలిగించుకుంటే వారిని ఎన్నుకోండి. క్లిష్టత సమయంలో అధికారమార్పులకు, చిల్లర శక్తులకు ఈ పవిత్రమైన భారతదేశ పరిపాలన అప్పజెప్పకండి. దేశభవిష్యత్తు చెడిపోకూడదని చూడండి. మాకుమాత్రం ఈ తరుణంలో పరిపాలన సులభంగాలేదు. బాధ్యత ఎక్కువైంది. ఇంతగా చెలరేగుతున్న సమస్యలన్నీ త్రిచేభాగం మా భుజస్కంధాలపై వున్నది. మాలో లోపాలులేవని చేయను. మాకు చక్కని తరిపీడు ఇష్టాడి సవరించుకొంటాం. కాంగ్రెస్ బ్రహ్మాండమైన సంస్థ దీనిలో లోపాలు లేకుండా ఉండవు. ప్రజల భావాలు రాపిడిలో అవి సరిపోతాయి. నేడు కాంగ్రెస్ ఒక్కటే భారతదేశమంతటా వెలకొనివుంది. మిగత పార్టీలు ఏ కొద్ది రాష్ట్రాలలోనో సహకారంతో నక్షత్రాలులాగా వున్నాయి. ఇలాటి పార్టీల చేతికి కేంద్ర పరిపాలన అప్పగిస్తే సర్వరకార విరుద్ధభావాలతో ప్రభుత్వ పాలన తికరకలు పడుట సహజం. గుడుప్రజలు ఈ ఎన్నికలలో పొరబడక మరొక 5 ఏళ్ల కాలం కాంగ్రెస్‌కే వోట్లిచ్చి గెలిపించండి. (స్వ.వి.)

———:o:———

కలకత్తా, జనవరి 18: డం డం విమానాశ్రయంలోనూ, పరిసరాలలోనూ దట్టంగా పొగ మంచు వ్యాపి చినందువల్ల కలకత్తానుంచి బయలు దేరవలసి వున్న ఏనిమిది ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ విమానాలు నేడు రెండుగంటలు ఆలస్యంగా బయలు దేరాయి.

ఢిల్లీవెళ్లే కారవెల్లి విమానం, నాగపూర్ మీదుగా,బొంబాయి వెళ్లేవైకౌంట్ విమానం మాత్రం నిర్ణీత వేళలో బయలు దేరాయి.

క్రికెట్

ఇంగ్లండ్ వెళ్లే భారత్ జట్టులోకి జయసింహ మినహాయింపు

కొత్తగా ముగ్గురికి స్థానం: పటౌడీ నాయకత్వం

మద్రాసు, జనవరి 19 : ఈ ఏడాది వేసవి కాలంలో ఇంగ్లండ్, యూరప్ ఆఫ్రికాలలో పర్యటించే భారత క్రికెట్ జట్టుకు పటౌడీ నవాబ్ నాయకత్వం వహిస్తారు.

భారతజట్టులో ఈ క్రింది నాలుగున్నారు : పటౌడీనవాబ్, ఎస్. ఎం. ఇనాయర్, పి. కె. సుందరం (వికెట్‌కీపర్స్), సి. జి. బోర్డే, బి. ఎస్. చంద్రశేఖర్, హనుమంత్‌సింగ్, ఎ.ఎస్. ప్రసన్న, ఎస్. వర్దేకాయ్, వి. సుబ్రహ్మణ్యం, ఆర్. ఎస్. సూర్తి, ఎస్. వెంకటరాఘవన్, ఎ. ఎల్. పడేకర్, బి. ఎస్. జెడి, ఎస్. గుప్తే ఎస్. ఎస్. మొహల్, రమేష్ పత్పేదా.

ఈ జట్టుకు కె. కె. ఆర్మార్ మేనేజర్ గాను, ఎం. చిన్నస్వామి కోశాధికారిగాను వ్యవహరిస్తారు. ఇంతవరకూ క్రికెట్ టెస్ట్‌లో పాల్గొనగలుగుతుంటే నుంగ్లు కొత్త అయినా ప్రక్రియ (సహా, మొహతి, పత్పేదా) యింటిలో చోటిచ్చారు. ఆయితే పత్పేదాకుండలం, హైదరాబాద్‌జట్లు నాయకుడు ఎం. ఎల్. జయసింహకు మాత్రం జట్టులో స్థానంవ్యలేదు. జయసింహ యింతవరకు 29 టెస్టులలో పాల్గొన్నాడు. వెస్టిండీస్‌లో జరిగిన టెస్టులలో రెండింటిలో ఆతడు ఆడాడు. మొత్తం నాలుగు యిన్నింగ్స్‌లోను ఆతడు పరుగులు 29 పరుగులు చేశాడు. 19 పరుగులకు ఒక్క వికెట్‌ను మాత్రమే తీశాడు. 9 వోట్లు మాత్రమే చేశాడు. ఆతడి బవులింగ్ అంతగా నమ్మదగు పోజలేదు. ఆతడి బవులింగ్‌నడ్డతి, నేరం విపర్యయ గురిఅయ్యాయి. అందుచేత ఆతడిని మినహాయించారు.

జయసింహస్థానే విక్కియంబిని సదాశివ మొహల్ అంబాబాద్ మ్యాచ్‌లో 36 వోట్లలో 10 పరుగులకు 4 వికెట్లు పడ్డ పరిచాడు.

భారత జట్టు ఏప్రిల్ 22 న తేదీన ఇంగ్లండ్ బయల్దేరి వెడుతుంది. ఈ పర్యటనలో క్రికెట్ కంట్రోలుబోర్డు కార్యదర్శి శ్రీదత్ వేడు ప్రకటించి తారు.

అంతర్ సచివాలయ క్రికెట్ సెమీఫైనల్స్‌లో ఆంధ్ర

బొంబాయి, జనవరి 19 : అంతర్ సచివాలయ క్రికెట్ పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు ఒరిస్సాపై మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యతతో గెలిచి, సెమీ ఫైనల్స్‌కు చేరుకొన్నది.

అంతర్ విశ్వ విద్యాలయం క్రికెట్‌లో ఉస్మానియా గెలుపు

నాగపూర్, జనవరి 18 -అఖిలభారత అంతర్విశ్వ విద్యాలయం క్రికెట్ ఫైనల్స్‌లో నేడు లంచ్ తర్వాత జరగబోయే బొంబాయి జట్టును 172 పరుగుల తేడాతో వోడించి ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టు రజత ట్రోఫీ బహుమతి గ్రహించింది.

ఒంగోలు శాసనసభ నియోజకవరం

శ్రీ చెంచయ్యచే కాంగ్రెస్ టిక్కెట్ నిరాకరణ

హైదరాబాద్, జనవరి 18 : ఒంగోలు నియోజకవర్గంలోని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. చెంచయ్య వ్యక్తిగత కారణాలవల్ల కాంగ్రెస్ టిక్కెట్ నిరాకరించారు. ఆయన స్థానే కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ చింతా రామచంద్రారెడ్డిని నిర్ణయించారు.

దీనితో అనారోగ్య కారణాలవల్లగాని, తమకు తగిన నియోజకవర్గం కేటాయింపు జరుగకేవల్ల కారణంవల్లగాని కాంగ్రెసు టిక్కెట్టును నిరాకరించిన సంఖ్య 13 కి పెరిగింది. కొంతమంది తమకు గెలిచే అవకాశాలు లేవనిన్నీయరుంగాబట్టుకున్నారు.(యు.ఎన్.ఐ.)

సంజీవ దిపాడ్ నామినేషన్

కాకినాడ, జనవరి 19 : అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఇనంపూడి సంజీవదిపాడ్ నిన్న తమ నామినేషన్ దాఖలు చేశారు.

పాలకొల్లు నియోజకవర్గంలోని పట్టాభి నియోజకవర్గంనుంచి ఆయన రాష్ట్ర శాసనసభకు పోటీపడుతున్నారు.

క్షామ బాధిత రాష్ట్రాలకు దేవాలయాల సహాయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19 : రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలు ఇప్పుడు పీడిత రాష్ట్రాలైన బీహారు, యు.పి.ల సహాయార్థం ఉదారంగా విరాళాలు ఇవ్వవచ్చని దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ బి. నారాయణబాబ్జీ తెలిపారు.

వార్షిక ఆదాయం 20 వేల నుంచి దేవాలయాలు అందులో శాతం ధనాన్ని దేవాలయాల ఉద్ధరణ నిధికి విరాళాలు ఇస్తున్నాయని, ఆదాయంలేకుండా ఉద్ధరణ కావలసి ఉన్న దేవాలయాలను ఆ నిధితో సహాయం చేస్తున్నాయని ఆయన చెప్పారు.

సభలు - సమావేశాలు

ఆంధ్రజాతి జీవితమూ ఏజంట్సు సమ్మాయోక్క మొదటి జనరల్ కౌన్సిలుకు నిజయవాడలో సుందరాతి సుందరి హోటలో 20వ తేది ఉదయం 10.45 గంటలకు కేంద్రమంత్రి డా. కె.ఎల్. రావు ప్రారంభోత్సవం చేస్తారు.

మామిడి. ద్రాక్ష. అరటిపండ్ల పరిశోధన

కేంద్ర పథకం ఆంధ్రలో అమలు

న్యూఢిల్లీ, జనవరి 19 : మామిడి, అరటి, నిమ్మ, యాపిల్, అనాస, ద్రాక్ష, బొప్పాయి, జామపండ్లలో ఆకులధారతస్థాయిని సమన్వయపడ్డతిని నాల్గవ ప్రణాళికక్రింద పరిశోధనలు కొనసాగించే పథకాలను కేంద్ర వ్యవసాయ పరిశోధనా సంస్థవారురూపొందించారు.ఇ దానికు రాగల ఖర్చు రెండుకోట్లు.

కేంద్ర—రాష్ట్ర ప్రభుత్వాల పరిశోధనా సంస్థలు, శాస్త్రజ్ఞుల సహాయంతో ఈ పథకాలు అమలుజరుపుతారు.

ఈ పండ్లు పండించడానికి ప్రమాణీకరణ పద్ధతులు, మొక్కల రక్షణ చర్యలు నిర్వాటు పథకాలు ఈ పథకంలో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు మామిడి, అరటి, ద్రాక్ష సంబంధించిన పరిశోధనా పథకాలు అమలుజరగనున్నాయి.

జనవరి 24 న ఉద్యోగుల సమ్మె

గుంటూరుజిల్లా సంయుక్త కార్యాచరణసమితి నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 19 : గుంటూరు కార్యాచరణసమితి నిర్ణయం ప్రకటించినట్లు జిల్లాలో ఎన్. జి. వోలు, ఉపాధ్యాయులు నాల్గవదశగా సమ్మెలో పాల్గొంటారు. ఆయన ప్రకటించిన మేరకు కార్యాలు ప్రభుత్వం స్పందించినప్పటికీ 24 న తేదీనుంచి సమ్మెలో పాల్గొంటారని ఎన్.జి.వో.ల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వెంకటయ్య ఇక్కడ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఉద్యోగులు చెందిన 14 సంఘాల నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కేంద్ర ఉద్యోగులలో మూడు సంవత్సరాల కరువుభత్యం యివ్వాలని. 95 శాతం ప్రజలు వెంటనే పెంచాలని రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు కోరుతున్నారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3 Editor : S Sambhu Prasad, Phone : Vijayawada 5667, 5226.